www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 17 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 01 MAY 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

**మేడు శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే' డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని ఆయన అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. 'మే' డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం 5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు -2025 త్వరలో తీసుకవస్తామన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతుందని చెప్పారు. కార్మికుల



సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ...(మిగతా 4లో)

## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**మృతులు కుటుంబాలకు సానుభూతి**

**2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ**


**ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్**

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

## జనాభా లెక్కలతోనే కులగణన

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వీనీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య




**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వీనీ వైష్ణవ్ మీడియాకు ...(మిగతా 4లో)

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

**అలోక్ జోషి ఛైర్మన్‌గా నియామకం**



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ ...(మిగతా 4లో)

## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

**కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం**

**కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో



భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం ...(మిగతా 4లో)

## మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

**ముంబై, కేరళ, ఎపిల్లో బిజీబిజీగా కార్యక్రమాలు**

**ఎపిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1,2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు-న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్

## డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

**అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం**

**న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి**




**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**


ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను, సోలార్ రూఫ్ టాప్, ...(మిగతా 4లో)

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

**కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది**

**మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు**

**కేంద్రమంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు-కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ...(మిగతా 4లో)

# చెక్కులు పంపిణీ సీఎంఆర్ఎఫ్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 30 (ప్రజాదర్బార్)**

మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ గణేష్ నగర్ 8వ వార్డు చెందిన ఆంగోతు పద్మ భర్త గంగ్య 26000 రూపాయలు మరియు గోవర్ధన్ చారి 21000 రూపాయలు అనారోగ్యాల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు.ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్నాడు.మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.47000 రూ.చెక్కును ఎమ్మెల్యే సహకారంతో ప్రకాష్ నగర్ ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ చేతుల మీదుగా బాధ్యతల కుటుంబానికి,అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంగోతు భాస్కర్ నాయక్,మధు,అనిల్ బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





**మిర్యాలగూడ, ఏప్రిల్ 30 (ప్రజాదర్బార్)**

రోజూ ప్రకాష్ నగర్ 9వ వార్డు లో రత్నవత్ రాజేష్ , షాహిన్ సుల్తానా కు గౌరవ మిర్యాలగూడ శాసనసభ్యులు బి ఎల్ ఆర్ అన్న ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేయటం జరిగింది.ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది అని అలాగే ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. రేషన్ షాప్ ద్వారా ప్రతి ఒక్క కార్డుదారులకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ,అలాగే రైతు రుణమాఫీ రైతు భరోసా,అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుంది అని అలాగే మాకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తున్న మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి కి మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలన్న కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుట శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు వల్లమల్ల రవికుమార్, ప్రవీణ్ కుమార్, వి విజయ్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



**నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 30, ప్రజాదర్బార్:**

పిట్లం మండలంలోని ఖంబాపూర్ గ్రామంలో బుధవారం మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సాయిరెడ్డి, మాజీ జడ్పీటిసి ప్రతాప్ రెడ్డి, నాయకులు విజయ్ కుమార్, నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఏ దేశం ఓకే ఎన్నిక అంశంపై భాజాపా సమావేశం

**ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్**

**దేశంలో అభివృద్ధికి ఆటంకంగా మారిన ఎన్నికలు**

**దేశ హితం కోరి జమిలి ఎన్నికలు నిర్వహిస్తాం**

**ఓకే దేశం ఓకే ఎన్నిక వలన నూతన నాయకత్వానికి ఆస్కారం**




**అల్వాల్, ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్):**

ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ కొత్త చర్చకు తెరలేపొందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ తెలిపారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ పరిధి ఆర్టీసీ కాలనీలోని జయలక్ష్మి గార్డెన్ లో బీజేవైఎం జాతీయ కోశాధికారి టీం సాయి నేతృత్వంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ తో పాటు తెలంగాణ రాష్ట్ర భాజపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక మూలంగా ఎన్నికల ఖర్చుతో పాటు, ఎన్నికలకు అధికారుల, ఉద్యోగుల సమయం కూడా వృధా అవుతుందని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే దక్షిణ భారతదేశంలోని ప్రాంతీయ పార్టీలలో వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడవచ్చని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి నూతన చర్చను భాజపా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. జమిలి ఎన్నికల మూలంగా దేశంలో సుపరిపాలన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. భారతదేశంలో ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు ఉండడం మూలంగా అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. జమిలి ఎన్నికల మూలంగా రాజకీయ నాయకులు అధికారుల సమయం వృధా కాకుండా ఖర్చు తగ్గుతుందన్నారు. ప్రతి సందర్భంలోనూ వివిధ రాష్ట్రాలలో స్థానిక సంస్థల నుండి జాతీయ స్థాయి వరకు ఎన్నికల నిర్వహించడం మూలంగా రాజకీయ నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం అభివృద్ధిపై దృష్టి సారించలేక పోతున్నాయని, ఆరు నెలల్లో జమిలి ఎన్నికలు నిర్వహించుకుని నాలుగున్నరేళ్ళ పాటు దేశ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో పాటు సుపరిపాలన అందించవచ్చని పేర్కొన్నారు. దేశ హితం కోసం ప్రజలంతా జమిలి ఎన్నికల గురించి ఆలోచించాలని, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. జమిలి ఎన్నికలను దక్షిణ భారతదేశంలో పలు ప్రాంతీయ పార్టీలు వ్యతిరేకిస్తుండడం సమంజసం కాదని, ప్రాంతీయ పార్టీల మనుగడ దెబ్బతింటుందనే ఉద్దేశంతోనే జమిలి ఎన్నికలకు ప్రాంతీయ పార్టీలు సుముఖంగా లేవని వ్యక్తం చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహించడం మూలంగా దేశంలో నూతన నాయకత్వానికి ఆస్కారం ఉంటుందని, ఓడిపోయిన నేతలే తిరిగి మళ్లీ ఎన్నికలలో పోటీ చేస్తూ రాజకీయంగా కొత్తవారికి అవకాశాలు సన్నగిల్లేలా చేస్తున్నారని వివరించారు. దేశమంతా జమిలీ ఎన్నికల విషయంలో ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మాజీ ఎమ్మెల్సీ రామ చందర్ రావు, గోపురమణారెడ్డి, ప్రసన్న, మహేష్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న

# యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్



**హుజురాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, ఏప్రిల్ 30 (ప్రజా దర్బార్):**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్.బి నగర్ నియోజకవర్గం లో ఎస్వీఎల్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం రోజు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ జాతీయ ఇంచార్జి శ్రీ కృష్ణా అల్లవారు, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు శ్రీ ఉదయ్ భాను చిబ్ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్. బి నగర్ ఇంచార్జి శ్రీ మధు యాష్ గౌడ్, రాజ్యసభ ఎంపీ శ్రీ అనిల్ కుమార్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి శ్రీ శ్రవణ్ రావు, టీపీసీసీ ప్రతినిధి శ్రీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి విచ్చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, రాష్ట్రంలోనీ అన్ని నియోజకవర్గాల అధ్యక్షులు మరియు మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. రానున్న దేశ భవిష్యత్తు యువతదే అంటూ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి యువజన కాంగ్రెస్ కృషి మరువలేనిది అన్నారు. దేశంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో సెంటిమెంట్ రెచ్చగొడుతూ తమ రాజకీయం పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని దీనివల్ల ఎంతోమంది పేద ప్రజలు, అమాయక ప్రజలు బలైపోతున్నారని వాపోయారు. మోడీ నిరంకుశ పరిపాలనకు యువత త్వరలోనే చరమగీతం పాడి, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానిగా చూస్తామని తెలిపారు. యువజన కాంగ్రెస్ కు సీనియర్ కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, సీనియర్ కాంగ్రెస్ కు యువజన కాంగ్రెస్ గుండెకాయ లాంటిదని కొనియాడారు. అనంతరం, పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన భారతీయులకు సంతాపం తెలిపారు.



# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

**మరికల్ మండలంలో ఉపాధి హామీలో ఒక్కొక్కటిగా అక్రమాలు వెలుగులోకి**

**ఉపాధి హామీ పథకానికి తూట్లు**

**నామమాత్రంగానే అధికారుల పర్యవేక్షణ**

**టైంపాస్‌గా సామాజిక తనిఖీ నిర్వహణ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 30,ప్రజా దర్బార్:**

జాతీయ ఉపాధి హామీ పథకం లో ఒక్కొక్కటిగా అక్రమాలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం సామాజిక తనిఖీ ఏదో టైంపాస్ గా నిర్వహిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం 4వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్,కార్యదర్శుల సమక్షంలో గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం సిబ్బంది గ్రామాల వారిగా జరిగిన ఉపాధి పనుల తీరు,అక్కడ జరిగిన అక్రమాలను ప్రజా వేదికలో అధికారుల ఎదుట ప్రస్తావించారు. సామాజిక బృందం జరిగిన తనిఖీలో ముఖ్యంగా మండలంలోని ఇబ్రహీంపట్నం,మాధవరం,వల్లె గడ్డ,కన్మనూరు,రాకొండ తో పాటు తదితర గ్రామాల్లో ఒకే కుటుంబం లో తల్లి కుమారుడికి, భార్య భర్తలకు ఇలా విడివిడిగా జాబ్ కార్డులు ఉన్నట్లు గుర్తించారు.నిబంధనాల ప్రకారం ఒక కుటుంబంలో ఒకే జాబ్ కార్డు ఉండాలని వారు నివేదించారు.ఒకే ఇంట్లో రెండు జాబ్ కార్డులు ఉండటం వల్ల అదనంగా ఒక్కొక్క ఇంటికి రూ.24 వేలు పులి డబ్బులు వెళ్లాయని వివరించారు. దీంతో పాటు పలు గ్రామాల్లో ప్రైవేటు ఉద్యోగులు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు ఉపాధి పనులు చేరుకున్న వారి బ్యాంకు ఖాతాల్లో ఉపాధి కూలీ డబ్బులు జమ చేసి తీసుకున్నట్లు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి ఎక్కడ కూడా సక్రమంగా కూలీల మాస్టర్లు, రికార్డులు రాయకపోవడం, వేసవిలో మొక్కలకు నీళ్లు పోయకున్న పోసినట్లు డబ్బులు తీసుకోవడం వంటి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చారు.అనంతరం పలు గ్రామాల్లో ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేసిన విషయంలో అవకతవకలు జరిగాయని సామాజిక బృందం సభ్యులు వెలుగులోకి తీసుకురావడంతో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ ఈ విషయాన్ని డిఆర్డిఓ మొగులప్ప ఎదుట వారు ఇచ్చిన నివేదికను తప్పు పడుతూ ఆందోళనకు దిగారు. ఇరువురి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప,సీఈవో జ్యోతిలక్ష్మి,ఎంపీడీవో కొండన్న,ఏఈ ప్రవీణ్,ఎంపీ ఓ పావని, ఏపీవో,ఎస్ఆర్పి రాఘవులు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది. కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్దమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

# సామాజిక విప్లవకారుడు బసవేశ్వరుడు

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్30(ప్రజాదర్బార్)**

దేశంలో కులతత్వం వదిలిపెట్టాలని 800 ఏళ్ల క్రితమే తెలిపిన వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడు అని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలోని బసవేశ్వర విగ్రహాన్నికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... బసవేశ్వరుని అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని, మహాత్మ బసవేశ్వరుడు కుల నిర్మూలన కోసం పాటుపడ్డాడని గుర్తు చేశారు. శ్రీ మహాత్మ బసవేశ్వర 892 వ జయంతోత్సవం సందర్భంగా వీరశైవ లింగాయత్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడు. కులం లేదు, మతం లేదు, అందరం సమానమే అని నినదించిన వ్యక్తి బసవేశ్వరుడు. మనుషులందరూ ఒక్కటే, కులాలు లేవు, ఉప కులాలు లేవు అని చాటాడు. బసవేశ్వరుడి ఆధ్వర్యంలో ఆనాడే కులాంతర వివాహాలు జరిగాయి. కులాల పేరుతో విడిపోకుండా అందరు కలిసి జీవించే విదంగా హైందవ మతాన్ని సంస్కరించారు.

బసవేశ్వరుడు. కుల రహిత సమాజం కోసం శతాబ్దాల క్రితమే కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్రీ బసవేశ్వర మహారాజ్ అన్నారు. బసవేశ్వరుని బోధనలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాలను సమాన దృష్టితో చూస్తుందని, బసవేశ్వర మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిపాలన సాగుతున్నదని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. మనమందరం బసవేశ్వర మహారాజ్ గారి బోధనలను ఆదర్శంగా తీసుకోని వాటిని నిజ జీవితంలో ఆచరించాలని,అప్పుడే సమాజంలో అందరూ సుఖ, సంతోషాలతో ఆనందంగా జీవిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్నారు.

## స్వచ్ఛంద పదవి విరమణ పొందిన ASI రామ్మూర్తికి

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల(ప్రజాదర్బార్)ఏప్రిల్ 30 బుధవారం**

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని స్వచంద పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ రామ్మూర్తి ని శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ బుధవారం రోజున జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతోగర్వకారణ మన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అనంతరం పదవి విరమణ పొందిన ASI రామ్మూర్తి ని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (AR) భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, RSI రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జుక్కల్ నియోజకవర్గంలో ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు



**నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 30, ప్రజాదర్బార్:**

మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని బుధవారం జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్, మహ మ్మద్ నగర్,పిట్లం, పెద్ద కొడప్ గల్, బిచ్కుంద,జుక్కల్,మద్నూర్,డోంగ్లీ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వ రుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని, ఆయన అన్ని వర్గాలను మతా లను సమానంగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీర శైవ లింగాయత్ కార్యదర్శి మల్లప్ప పటేల్, పెద్ద కొడప్ గల్ వీర శైవ లింగాయత్ అధ్యక్షులు సంతోష్ దేశాయ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేం దర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, లింగాయత్ నాయకులు కాశీనాథ్ దేశాయ్, విజయ్ దేశాయ్,శ్యామప్ప పటేల్,బస్వరాజ్ దేశాయ్,డాక్టర్ ఆనంద్ దేశాయ్,నాగ్ నాథ్ పటేల్, హన్మండ్లు దేశాయ్,కల్లూరి పండరి, డాక్టర్ సంజీవ్, పెద్ద కొడప్ గల్ వీర శైవ లింగాయత్ అధ్యక్షులు సంతోష్ దేశాయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాల్చర్ రాజు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్. ఎస్.సి ఫలితాలలో సిద్ధార్థ విజయ ప్రభంజనం




**ప్రజాదర్బార్, కరీంనగర్:**

కరీంనగర్ లోని స్థానిక మంకమ్మతోట, భగత్నగర్ సిద్ధార్థ విద్యా సంస్థలు.ఎస్. ఎస్.సి ఫలితాలలో విజయభేరి మ్రోగించారు.109 (27% ) మంది విద్యార్థులు 550 పైగా మార్కులు మరియు 179 (70%) మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.584, 582, 581, 580, 579 అత్యధిక మార్కులు సాధించి పాఠశాల కీర్తిని నలుదిశల చాటారు. ఈ విద్యాసంవత్సరం మొత్తం 409 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 100% ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల పట్ల పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి హర్షం వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా 10వ తరగతి ఫలితాలలో అటు మార్కుల యుగంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగా, ఇటు మార్కులు గ్రేడులలోను అత్యున్నత ఫలితాలను సాధిస్తూ వస్తుందని, ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కార్మికుల శ్రేయస్సు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

ఉన్న సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇవ్వడంతో పాటు-, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మిక కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రుణమాఫీ అమలు చేశామన్నారు.

## జనాభా లెక్కలతోనే కులగణన

వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు- ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు. ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.

## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లెవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

## మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ-, ఎన్‌హెచ్‌ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ- మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.3680 కోట్ల విలవైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు. రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయీఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేయనున్నారు. ఎపి పర్యటనకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేశారు.

## డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళు న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాక్ అధికారులు పాల్గొన్నారు.







## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాదర్బార్,కరీంనగర్:

స్థానిక కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు బుధవారం విడుదల చేసిన ఎస్.ఎస్.సి. ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇందులో విద్యార్థిని, విద్యార్థులు ప్రథమ శ్రేణి లో వంద శాతం ఉత్తీర్ణతో ముందు వరసలో నిలిచారు. ఈ ఫలితాలలో ముప్పై ఒకటి విద్యార్థులలో, ఇరవై రెండు మంది విద్యార్థులు, ఐదు వందలకు పైగా మార్కులు సాధించి, తమ సత్తా చాటారు. ఇందులో ఇద్దరు విద్యార్థినులు ఐదు వందల డెబ్బై రెండు మార్కులు, నలుగురు విద్యార్థులు ఐదు వందల యాభై మార్కులు సాదించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి సన్మానించి అభినందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి.హెచ్ .వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్ .పల్లవి పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



ఏప్రిల్ 30 ప్రజా దర్బార్ పెద్దకొత్తపల్లి..కొల్లాపూర్...న్యూస్...3

కొల్లాపూర్ నియోజకవర్గంలోని పలు మండల గ్రామాలలోని వివాహ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మొలచింతలపల్లి గ్రామానికి చెందిన గోద లక్ష్మయ్య ఆహ్వానం మేరకు కుమారుడు మల్లేష్ సుజాత విహాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అలాగే కోడేరు మండలం నర్సాయిపల్లి గ్రామానికి చెందిన కొమ్మ రాములు ఆహ్వానం మేరకు కుమారుడు శ్రీకాంత్ రాధిక వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు కోడేరు మండలనికి చెందిన నడింపల్లి సురేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు కుమార్తె సాయిప్రియ హరీష్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు పెద్దకొత్తపల్లి మండలం సంజీవాపురం గ్రామానికి చెందిన జంగ బాలయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు రవికుమార్ భాగ్యశ్రీ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారుఈ కార్యక్రమం లో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## అర్థిక సహాయం అందజేత



దండేపల్లి, ఏప్రిల్ 30(ప్రజా దర్బార్) :

దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కాంద్రపు నరేష్ తండ్రి కాంద్రపు మల్లేష్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ అక్కల రవీందర్, మాజీ సర్పంచ్ అక్కల బుచ్చన్న, నాయకులు మెంగని మహేష్, అక్కల ఏసన్న, నానవేని హరీష్, గడ్డం స్వామి, గుర్రాల ఐలయ్య, మెంగని శ్రీనివాస్, మహేష్, మైపాల్ ,అనిల్ ,సత్తన్న సంతోష్, అజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా పరశురాముని జన్మదిన వేడుకలు



హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా దర్బార్) :

బ్రాహ్మణ ఏక్తా సంఘం ఆధ్వర్యంలో యాప్రాల్‌లోని మల్లన్న ఆలయ ఆడిటోరియంలో పరశురామ జయంతి వేడుకలు ఓజా జీ అధ్యక్షతన జరిగాయి. బ్రాహ్మణ ఏక్తా సంఘ్ అధ్యక్షుడు పంకజ్ కుమార్ త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పోలీసు అధికారి(ఐపిఎస్) శ్రీరామ్ తివారీని పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి అభినందించారు. లక్ష్మణ్ తివారీ ముఖ్య అతిథికి నిత్య కర్మ పూజ ప్రకాష్ పుస్తకాన్ని, పవిత్ర దారాన్ని బహూకరించి కృష్ణ దేవ్ చౌబే సంగీతంతో స్వాగతం పలికారు. అందరు గురువులకు, గొప్ప వ్యక్తులకు బట్టలు, నిత్య కర్మ పూజా ప్రకాష్ పుస్తకాన్ని ఇచ్చి సత్కరించారు. ఇతర విశిష్ట బ్రాహ్మణ సోదరులకు దుస్తులు ఇచ్చి సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి, ఇతర ప్రముఖ బ్రాహ్మణులు పరశురాముడికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వక్తలు అవధేష్ మిశ్రా, వినోద్ ధర్ దూబే, విశాల్ భట్, టిఎన్.పాండే, రాజేశ్వర్ పాండే జీ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్య అతిథి శ్రీరామ్ తివారీ జీ మాట్లాడుతూ భగవంతుడు పరశురాముడు అమరుడని అన్నారు. ఆయన జీవితం మనకు ఆదర్శప్రాయం అన్నారు. మనం బ్రాహ్మణులం మన విద్య, త్యాగం, పని, మతం, సంస్కృతి, ప్రవర్తన ద్వారా సమాజానికి, దేశానికి కొత్త దిశానిర్దేశం చేయాలన్నారు. మన ప్రవర్తన, ఆలోచనలు, జీవితం సమాజం వాటిని అనుకరించే విధంగా ఉండాలన్నారు. సనాతన ధర్మం అందరికీ చెందుతుందని, అందరూ సనాతన ధర్మానికి చెందినవారని ఆయన అన్నారు. సంస్థాగత శక్తి యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. రణ్ విజయ్ చౌబే ముఖ్య అతిథికి పూలమాల వేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దాదన్ తివారీ, రాజు పాండే, ఎల్ఎన్.చౌబే, ఎస్ఆర్.చౌబే, సంజయ్ పాండే, ధీరేంద్ర చౌబే, మోహన్ జీ పాఠక్, సంజయ్ కుమార్ పాండే, ఎస్.పి.పాండే, కేసరి పాండే, హైకోర్టు న్యాయవాది సుశీల్ పాండే, అఖిలేష్ పాండే, ఇతర బ్రాహ్మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమరేంద్ర పాఠక్, లక్ష్మణ్ తివారీ, దాదన్ తివారీ, మోహన్ జీ పాఠక్, రాజు పాండే పాల్గొన్నారు.

# మహాత్మ బసవేశ్వరుడు అందరికి ఆదర్శం : జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్




**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజాదర్బార్)**

సమాజం అభివృద్ధికి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు మహాత్మ బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా బసవేశ్వర 892 జయంతి వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మూఢనమ్మకాల పైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అన్నారు. ప్ర ప్రథమ సంఘసంస్కర్త సమతవాది అని కలెక్టర్ అన్నారు. అణగారిన వారి వర్గాల పట్ల ఆశావాది నిరంతర మార్గదర్శకుడని, బసవేశ్వరుని యొక్క మార్గాన్ని ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో డిబి సిడబ్ల్యూఓ ఉపేందర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డీఎస్ హెచ్ఓ సత్తార్, డిఎస్సీ డబ్ల్యూఓ మల్లేశం, డివైఎస్ఓ హన్మంతరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# గూడెం బ్రిడ్జి దగ్గర వరుసగా రోడ్డు ప్రమాదాలే



**కంకర తేలిన రోడ్డును తాత్కాలికముగా బీటీ రోడ్ వేసి పూర్తి చేయాలి**

**లేదంటే రాస్తా రోకో చేస్తాము జాదవ్ రమేష్ నాయక్**

**మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 30:-**

గత వర్ష కాలమున ఆకేరు వాగు వంతెన తెగి రోడ్డు ధ్వంసం అయిన విషయం అందరికీ తెలిసిన విషయమే, సదరు డిపార్ట్మెంట్ వారు తాత్కాలికముగా మొరం పోసి రోడ్ ను వేయడం జరిగింది, ఇప్పుడు ఆ రోడ్డు కుంగి పోయి , కంకర తేలి ప్రమాదాలకు నెలవుగా మారినది అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు స్థానికుల కథనం ప్రకారం ఇప్పటి వరకు ఈ రోడ్ మీద దరిదాపు 16 వరకు కారు లు ప్రమాదాలకు గురి అయినాయి అని తెలిసిన సదరు విభాగం వారు చలించకపోవడం దారుణం. త్వరితగతిన తాత్కాలికముగా బ్లాక్ టాప్ రోడ్ వేయాలని లంబాడీల ఐక్య వేదిక డిమాండ్ చేశారు. లేని యడల త్వరలో రోడ్ మీద దీక్ష చేస్తాము అని అవసరం అయితే రాస్తా రోకో నిర్వహిస్తాము అని తెలిపారు. అలాగే ఇప్పటి వరకు ఇక్కడ ఎన్ని కార్లు ధ్వంసం అయ్యాయో, ఎన్ని ప్రమాదాలు అయ్యాయో వాటికి బాధ్యత వహించి వారికి సదరు విభాగం వారు నష్ట పరిహారం అందించాలి అని డిమాండ్ చేసారు.

# మేడే ఉద్యమ స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వంపై పోరాడాలి

**ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్**

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30,**

75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో భారత కార్మికులు ఎప్పుడు ఎదుర్కొని అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు భారత స్వాతంత్రం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ మొదటి ప్రధానమంత్రి జోహార్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో మొదటి పంచ ఓటి ప్రణాళికలో బహుళ జాతి కంపెనీలు స్థాపించి కోట్లాదిమంది భారతీయులకు ఉపాధి కల్పించి ఒక ప్రత్యేకమైన కార్మిక చట్టాలను తయారు చేశారు భారత జాతీయ కార్మిక సంఘం కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి భారత కార్మికులకు ఒక రక్షణ కవచంగా ఐఎన్టీయూసీ నిలిచింది మే డే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా జరిగిన పని గంటల పోరాటాన్ని భారత దేశంలో అమలు చేసి 8 గంటల పని దినాన్ని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ భారత జాతీయ కార్మిక సంఘం కనీస వేతన చట్టం కార్మికులకు రక్షణ చట్టం దాదాపు 75చట్టాలను ఈఎస్ఐ పీఎఫ్ పింఛన్ చట్టాల అమలు చేస్తే గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం భారత కార్మిక సంఘాలు ఐక్యంగా సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు భాగాలుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే విధంగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కిన బిజెపికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పవలసిన అవసరమాసన్నమైనది ప్రస్తుతం దాదాపు 14 గంటలు పని తీసుకుంటూ కార్పొరేట్ సంస్థలు కార్మికులను వేధిస్తున్నాయని అన్నారు భారత దేశంలో ప్రస్తుత కార్మికుల పరిస్థితులను భారత కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి ప్రధాన చోరువతో భారతదేశంలోని వామపక్ష కార్మిక సంఘాలను ఇక ప్రాంతీయ సంఘాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై మే డే స్ఫూర్తితో పోరాడాలని మే డే అంటే సంబరాలు కాదని మేడే అంటే హక్కుల దినమని రక్తం చిందించి ఎనిమిది గంటల పని దినాన్ని సాధిస్తే ఈనాడు కార్మికులు రక్షణ లేకుండా 14 గంటలు పని చేస్తున్నారని కార్మికుల సమస్యలపై మే డే స్ఫూర్తితో భారతదేశంలో



భారత జాతీయ కార్మిక సంఘం కార్మికులందరినీ ఐక్యపరచాలని కార్మిక సంఘాల సమకూర్చి ఐక్య ఉద్యమధార పోరాటాలు కొనసాగించాలని మే డే సందర్భంగా ఐఎన్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్. పేర్కొన్నారు మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.

# ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

**- పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం**

**- ఆర్‌బిఎస్‌కే నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి నరహరి**

**ఏటూరు నాగారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 30(ప్రజాదర్బార్):**

ఏటూరునాగారం మండల పరిధిలోని రొయ్యూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల లోని 0 నుండి 6 సం రాల లోపు చిన్నారులకు ఆర్బీఎస్కే ఏటూరు నాగారం బృందం ఆధ్వర్యంలో శారీరక మానసిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ కే నోడల్ ఆఫీసర్.డా. బి నరహరి మాట్లాడుతూ పోషకాహార లోపం రాకుండా పిల్లలకు అన్ని రకాల ఆహార పదార్థాలు అందించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. అంతేకాకుండా బయట అమ్మే చిరుతిండ్లు తినిపించవద్దని అన్నారు. అప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి పిల్లల కు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కె నోడల్ ఆఫీసర్ డా.నరహరి,ఫార్మాసిస్ట్ సిహెచ్.భాస్కర్, ఏ ఎన్ ఎం రజిని,రొయ్యూరు అంగన్వాడీ టీచర్స్,కుసుమ,జగదంబ,రత్నమాల పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఘనంగా బసవేశ్వరుడు జయంతి




**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా దర్బార్):**

సమాజంలో కుల,వర్ణ,లింగ వివక్షతను వ్యతిరేకించిన గొప్ప అభ్యుదయవాది శ్రీ మహాత్మా బసవేశ్వరుడని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం ఆవరణంలో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని,బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీ మహాత్మా బసవేశ్వరుడు కుల, వర్ణ, లింగ భేదాలు లేని సమసమాజ నిర్మాణం కోసం గళం విప్పి సమానత్వాన్ని ప్రబోధించి సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు.మహిళలకు గౌరవస్థానం ఇవ్వడం, సాధికారత కల్పించడంలో ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. శ్రమకు గౌరవం, నీతి, నిష్ఠ,సత్యాన్ని బసవేశ్వరుడు తన జీవిత విధానంగా మార్చుకున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆదర్శాలను అనుసరించి, సమాజంలో మంచి మార్పుకు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఆయన వచనాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు,బిసి సంక్షేమ అధికారి రమేష్ బాబు, ఏఓ నరేందర్, అధికారులు, సంఘం సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంగులతో పాఠశాలలకు కొత్త కళ






**దండేపల్లి, ఏప్రిల్ 30(ప్రజా దర్బార్) :**

దండేపల్లి మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల భవనాలకు కొత్తగా రంగులు వేస్తుండడంతో తళతళ మెరుస్తున్నాయి. గతంలో ఒక్కోచోట ఒక్కో రకమైన రంగు ఉండేది. ప్రస్తుతం అన్నింటికీ ఒకే రకమైంది వేస్తున్నారు. దీంతో సరికొత్త కళ సంతరించుకుంటున్నాయి.మన ఊరు–మనబడి,అమ్మ ఆదర్శ పాఠశాల పథకాల్లో భాగంగా ఇటీవల మరమ్మత్తులు చేసి బడులతో పాటు గతంలో నిర్మించిన అన్ని పాత భవనాలకు సైతం రంగులు వేస్తున్నారు.ప్రస్తుతం వేసవి సెలవులు రావడంతో అన్ని బడులను తీర్చిదిద్దుతున్నారు. కొన్నిచోట్ల చాలా కాలంగా రంగులు వేయకపోవడంతో కళావిహీణ నంగా మారాయి. అలాంటివి ఇప్పుడు కొత్త రూపు సంతరిం చుకుంటున్నాయి. సెలవులు ముగిశాక పాఠశాలలు పునః ప్రారంభమయ్యేలోపు ఈ పనులను పూర్తి చేసేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్లు నాణ్యత పరిశీలించిన మాజీ ఎంపీపీ

**- నక్కలపల్లి గ్రామంలో నాణ్యత మైన రోడ్లు వేయాలని ఆదేశించిన**

**- మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్**





**ఏప్రిల్ 29 ప్రజాదర్బార్ పెద్దకొత్తపల్లి...కొల్లాపూర్...న్యూస్..5**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో నక్కలపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 13 లక్షల నూతనంగా వేస్తున్న అండర్ డ్రైనేజ్ సి.సి రోడ్డు పనులు నాణ్యత లోపం లేకుండా ఉండాలని కాంట్రాక్టర్ ను ఆదేశించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అలాగే గ్రామస్తులతో మాట్లాడుతూ పనులు ఎక్కడ కూడా అలసత్వం వహించకుండా చూసుకోవాలని గ్రామస్తులను కోరారు.అలాగే ఇంకా ఏమైనా ఎస్టిమేషన్ బడ్జెట్ తక్కువగా అయితే మా దృష్టికి తీసుకురావాలని తీసుకొచ్చిన వెంబడే మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి వెళ్లి ఆ యొక్క పనిని పూర్తిగా కంప్లీట్ అయ్యేంతవరకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎంపీపీ నక్కలపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయుటకు ఎంతో నిబద్ధతతో ఉన్నామని ఈ ఐదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో నక్కలపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయుటకు దృఢనిశ్చయంతో ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పి. ఎ.సి.ఎస్ పెద్దకొత్తపల్లి చైర్మన్ బి. శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు సత్యం, పగడాల చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ డి రవికుమార్, నక్కలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, గ్రామ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మొట్టే శేఖర్,కొత్త రవీందర్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్స్ ఎం సుధాకర్, ఎం కురుమయ్య,బొల్లె ఈశ్వరయ్య, సి భాస్కర్, కొత్త కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి




**నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 30, ప్రజా దర్బార్:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. బుధవారం బిచ్కుంద మండలంలోని సిర్ సముందర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా మనదేశాన్ని తీర్చిదిద్దడంలో డాక్టర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు




**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 30.**

రైతుల పండించిన ధాన్యమును ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ల సత్యనారాయణ రావు పేర్కొన్నారు.భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం అప్పయ్యపల్లి, సీతరాంపూర్ గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, మార్నేని. ఉపేందర్ రావు, ఎండి చోటమియా, రంజిత్, మహిళ సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన మాజీ ప్రతినిధి

### సామాన్యులకో న్యాయం , మాజీ ప్రజా ప్రతినిధులకో న్యాయం




**కీసర,ఏప్రిల్ 30 ప్రజాదర్బార్:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కుందన్ పల్లి సర్వే నంబర్ 15 లోని ప్రభుత్వ భూమిని ఓ మాజీ ప్రతినిధి కబ్జా చేశారు.గతంలో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో పోయిన తన కుటుంబ సభ్యుల ప్లాటు కోసం ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేశానని ఆ ప్రతినిధి చెప్పుకోవడం గమనార్హం. మరి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోయిన అందరూ ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేసుకోవచ్చని అధికారిక పార్టీకి చెందిన ఆ ప్రతినిధి తప్పుడు సంకేతాలు ఇస్తున్నారా అధికారులపై ఒత్తిళ్ళు,రెవెన్యూ అధికారులపై రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో ఆ నిర్మాణంపై చర్యలు తీసుకోలేకపోతున్నారు.సామాన్య ప్రజలకు ఒక న్యాయం,మాజీ ప్రతినిధికి ఒక న్యాయమా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# అంతరాష్ట్ర మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

### ముగ్గురు నిందితుల అరెస్ట్
### 14 ద్విచక్ర వాహనాల స్వాధీనం
### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్





**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా దర్బార్)**

తెలంగాణ లోని దామరచర్ల, నల్గొండ పట్టణం, నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నంమరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మార్టూర్, పొన్నూరుపట్టణాలలో రాత్రి సమయంలో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిల్ల దొంగతలనాలకు పాల్పడుతున్న ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుల అరెస్ట్ వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ వెల్లడిస్తూ గత కొన్ని రోజులుగా నల్గొండ జిల్లాలోని దామరచర్ల, నల్గొండ పట్టణం, నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని మార్టూర్, పొన్నూర్ పట్టణాలలో మోటార్ సైకిల్ దొంగతనాలకి పాల్పడుతూ సంచలనం కలిగించిన నేరస్తులను వాడపల్లి పోలీసులు ఛాలెంజింగ్ గా తీసుకొని నేరాలకు పాల్పడుతున్న ముఠాని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, మిర్యాలగూడ రూరల్ సిఐ డీఎన్ డి ప్రసాద్, సిసిఐ సిఐ డానియల్ కుమార్ ఆధ్వర్యములో వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి వారి సిబ్బంది సహకారముతో వాడపల్లి గ్రామ శివారులోని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయుచుండగా అదే సమయంలో నిందితులు గుంటూరు జిల్లాకి కి చెందిన ఎర్రబ్బాయి,అంకమ రాజు, పల్నాడు జిల్లాకి చెందిన శ్రీకాంత్ లుదొంగిలించిన మోటార్ సైకిల్ ను అమ్మడానికి గుంటూరు వైపునకు వెల్లుతుండగా అదే సమయంలో వారిపై అనుమానం కలిగి పట్టుబడి చేసి అనంతరం వారి ముగ్గురి వద్ద నుండి 14మోటార్ సైకిల్ లను స్వాధీన పరుచుకోవడం జరిగినది.ముగ్గురు వ్యక్తులు ప్రస్తుతం (14) మోటార్ సైకిల్ లతో పాటు మరొక (22) మోటార్ సైకిల్ లను కూడా దొంగిలించినట్లుగా తమ నేరాన్ని ఒప్పుకున్నారు. పోలీస్ కస్టడీ లో భాగంగా మిగిలిన 22మోటార్ సైకిల్ లను ఛేదించడం జరుగుతుందని తెలిపారు.

నిందితులపై నల్లగొండ1 టౌన్,2 టౌన్, రూరల్,నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నం,మార్టూరు,పొన్నూరు, రాజమండ్రి పిఎస్ పరిధిలలో కేసులు ఉన్నాయని తెలిపారు. కేసును చేదించిన మిర్యాలగూడ రూరల్ సిఐ పిఎన్డి ప్రసాద్, సిసిఎస్ సిఐ డానియల్, వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది సతీష్ భాస్కర్ వెంకటేశ్వర్లు రషీద్ సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, రాంప్రసాద్, పుష్పగిరి, శ్రీనివాస్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ ప్రకటించడం జరిగింది.

# ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### - బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ డిమాండ్



**ఏప్రిల్ 30 ప్రజా దర్బార్ పెద్దకొత్తపల్లి..కొల్లాపూర్...న్యూస్..1**

గత ఎలక్షన్స్ ముందు హామీ ఇచ్చినట్లు ప్రతి ఇల్లు లేని వారికి మరీ ఇల్లు శిథిలావస్థకు చేరుకున్న వారికి భూమిలేని నిరుపేదలకు భూమి ఉండి కూడా ఇల్లు లేని వారికి, గుడిసె ఉన్నవారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్స్ ముందు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని చెప్పిన మాట అందరికీ తెలిసిన విషయమే! కానీ ఇప్పుడు దానికి విరుద్ధంగా బ్యాంకుల్లో ప్రజలకు క్రాప్ లోను 50000 మించి ఉంటే ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు కారని, అదేవిధంగా ఇంటి నిర్మాణం కోసం కేవలం 60 గజాల స్థలం ఉంటేనే అర్హులు అవుతారని, మరియు ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాల భూమి కంటే ఎక్కువగా ఉంటే వాళ్లు అర్హులు కారని! అదే రకంగా ఇందిరమ్మ ఇల్లు పొందేవారు వారి ఇంటిలో ట్రాక్టర్ గాని కారు గాని ఎలాంటి వెహికల్స్ ఉన్న వారు కూడా అర్హులు కారని, సగానికి సగం అంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 53. 3% శాతం ప్రజలను ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకానికి అర్హులు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడం మరీ దారుణం అయినా చర్య అని, డీకే మాదిగ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఉద్దేశించి ఒక ప్రకటనలో మాట్లాడారు.

ఏది ఏమైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు ఎలక్షన్స్ ముందు ఏ రకంగా వాస్తవాలు చెప్పారో? అదే రకంగా మీ ప్రభుత్వ పనితీరు ఉండాలని, ఇలా ఆంక్షలు విధించి సగం మందిని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నోచుకోకుండా వారిని తొలగించడం, మాట ఇచ్చి మాట తప్పినట్లు అవుతుందని, డీకే మాదిగ తెలిపారు. వాస్తవానికి మీకు మీ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వాళ్ళ ఖాతాలో 5 లక్షల రూపాయలు జమ చేయాలని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్ కార్యాలయంలో మహాత్మ బసవేశ్వర 892వ జయంతోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుచిపుల డాక్టర్ రాజేష్ రెడ్డి




**ఏప్రిల్ 30 ప్రజా దర్బార్ నాగర్ కర్నూల్... న్యూస్ 2**



ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో మహాత్మ బసవేశ్వర 892 వ జయంతోత్సవం వేడుకలో పాల్గొన్నారు ఎమ్మెల్యే డాక్టర్ కూచిపూడిలో రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా జాయింట్ కలెక్టర్ అమరేందర్ పులబుకతో ఘనంగా వాణించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహాత్మ బసమేశ్వర చిత్రపటాన్ని పులమలవేసిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ 12 వ శతాబ్దంలో జన్మించాడని బసవన్న బసవుడు అని విశ్వగురు అని పిలుస్తారని సమాజంలో కుల వ్యవస్థను వర్ణబేదాలను లింగ వివక్షతను సామూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది లింగాయత్ ధర్మం స్థాపించారని కర్ణాటకలోని భాగేవాడే ఇతని జన్మస్థలం 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించాడని ప్రత్యేకంగా ఐదు రూపాయల నానంపై బసవేశ్వరుని చిత్రీకరించరని గొప్ప మహానుభావుడు బసవేశ్వరుడు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అమరేందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్స్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారికి శుభాకాంక్షలు తెలియజేసిన పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ

**మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 30:-**

పదవ తరగతి పరీక్ష ఫలితాల ఉత్తీర్ణతలో మొట్టమొదటి సారిగా మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందడం పట్ల పి ఆర్ టి యు మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ నేతృత్వంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆంద్రూ రవీందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన బోధన అందించాలని, అప్పుడే తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులందరూ కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా డి.ఇ.ఓ ను కలిసిన వారిలో పిఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాలలో
# సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థుల ప్రభంజనం




**కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్ 30(ప్రజాదర్బార్):** స్థానిక జ్యోతి నగర్ కరీంనగర్ లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో విజయ దుందుభి మోగించారని పాఠశాల చైర్మన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మొత్తం హాజరైన 43 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. పాఠశాల టాపర్ బి .సౌమ్య 566 మార్కులు ,రెండవ టాపర్ జీ .కీర్తన 560 మార్కులు, మూడవ టాపర్లు ముగ్గురికి 557 కే .సాయి విక్రాంత్, జి .రిక్షిత్ రెడ్డి మరియు ఎన్. శ్రీ చరణ్ ,నాలుగవ టాపర్ ఎం. సాయిప్రియ, ఐదవ టాపర్ జి .సుమశ్రీ 553 మరియు ఆర్. వృతిక రెడ్డి 550 మార్కులు సాధించారని మరియు 550 కి పైగా 8 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ సి. హెచ్ శ్రీనివాసరావు గారు ప్రిన్సిపల్ వి .కుమారస్వామి ప్రధానోపాధ్యాయురాలు ఆర్ ధనలక్ష్మి ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు



# బసవేశ్వర మార్గంలో పయనించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**

**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రజా దర్బార్, ప్రతినిధి)** బసవేశ్వర ఆలోచనలు,ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం బసవేశ్వర జయంతి వేడుకలు అధికారి కంగా ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బసవేశ్వర మహారాజ్ నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి సమానత్వాన్ని నెలకొల్పేందుకు నిరంతరం కృషి చేశారని అన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడిన విప్లవాత్మక నాయకుడుగా ఆయనను కొనియాడారు.



ప్రతి ఒక్కరూ బసవేశ్వర ఆలోచనలు, విలువలను అనుసరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సీపీఓ జీవరత్నం, ఎస్సి కార్పొరేషన్ ఈ డి శంకర్, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, అధికారులు, వీరశైవ లింగాయత్ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ప్రారంభం**




**ప్రజాదర్బార్, కరీంనగర్ ప్రతినిధి :** సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ళలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి సాయంత్రం 25 మంది విద్యార్థులకు థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలని అన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ కోఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.





# ఆపరేషన్ కఘర్‌ను వెంటనే నిలిపి వేయాలి

**ఆదివాసి ట్రైబల్ ఫోరం**



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ ఎప్రిల్ 30** ఆపరేషన్ కఘర్ పేరుతో ఆదివాసి గ్రామాలపై ప్రజలపై కేంద్ర ప్రభుత్వ దాడులను హత్యాకాండను నిలిపివేయాలని ఆదివాసి ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు అలెం గురవయ్య అన్నారు. కారేపల్లి మండలం పేరేపల్లి గ్రామంలో సోమవారం ఆదివాసి గిరిజన ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో ఆ నాయకులు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అలెం గురవయ్య మాట్లాడుతూ గత 15 రోజుల నుండి రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా కర్రెగుట్ట ప్రాంతంలో 15 వేల మంది సైనిక బలగాలతో ఏకపక్ష దాడులు నిర్బంధాలు హత్యలు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని, ఇప్పటికే వందలాదిమంది అమాయక ఆదివాసి గిరిజన ప్రజానీకం గ్రామాలను వదిలి తిండి లేక రక్షణ లేక బిక్కుబిక్కు అనుకుంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం వెలదీస్తున్నారని, ఛత్తీస్గఢ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్రెగుట్టలపై చుట్టూ మోహరించి ఉన్న కేంద్ర ప్రభుత్వ సైనిక భద్రత దళాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ ఖగారును వెంటనే నిలిపివేసి శాంతిని నెలకొల్పాలని, ఆదివాసి గిరిజన ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన ట్రైబల్ ఫోరం నాయకులు అలెం చంద్రయ్య, సమ్మయ్య, దానసరి శీను, వెంకన్న, కోటయ్య, నాగేశ్వరరావు, మంగమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదిలో వెల్గనూర్ విద్యార్థుల ప్రతిభ

**దండేపల్లి, ఏప్రిల్ 30(ప్రజా దర్బార్) :** ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో దండేపల్లి మండలం వెల్గనూరు పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. మండలంలో మొదటి స్థానంలో మ్యాన అక్షయ (571/600), ద్వితీయ స్థానంలో కొంతమ్ శ్రీ వైష్ణవి (552/600) , నాలుగవ స్థానంలో దీక్షిత (545/600) నిలిచారు... మొత్తం 44 మంది విద్యార్థులు హాజరు కాగా 43 మంది విద్యార్థులు 500 కు పైబడి మార్కులు సాధించారు. టాప్ గా నిలిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.





## దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు





**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-** నిరుద్యోగులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి ధృవపత్రాలను బుధవారం రోజున అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో ఎస్సీ, బీసీ, ఎస్టి, మైనార్టీ కార్పొరేషన్ల కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న గ్రామపంచాయతీలు గుండి, రాజంపేట, చోర్పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారుల దరఖాస్తులను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు చోర్పల్లి, గుండి కార్యదర్శులు మరియు కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి



**ఏప్రిల్ 30 (ప్రజా దర్బార్, ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ డెవిడ్ బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో హైందవ మతాన్ని సంస్కరించిన వారిలో ప్రముఖుడని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ వర్ణ విభేదాలు లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాదని లింగాయుత ధర్మం స్థాపించి వచన సాహిత్యంతో కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ఏకం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షుడు అహ్మద్, వి గిరీష్, సతీష్, వినోద్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన
# 10వ తరగతి విద్యార్థులు

**యాదాద్రి(బీబీనగర్) ఏప్రిల్ 30 (ప్రజాదర్బార్)** బీబీనగర్ మండలంలోని విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో 97.9 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని మండల విద్యాధికారి సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం 10వ తరగతి ఫలితాలు విడుదలైన సందర్భంగా వారు మాట్లాడుతూ బీబీనగర్ మండల పరిధిలోని అన్ని పాఠశాలలోని 10వ తరగతి పరీక్షలు రాసిన 243 విద్యార్థులలో 233 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, మండలంలో 572 మార్కులతో కె శ్రీహిత జడ్పీహెచ్ఎస్ (గూడూరు) విద్యార్థిని మొదటి ర్యాంకు సాధించగా, 549 మార్కులతో కే దివ్య ప్రియ జడ్పిహెచ్ఎస్, (కొండమడుగు) విద్యార్థిని రెండవ స్థానం సాధించడం జరిగిందని, వారితోపాటు ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



# నగల కోసం మహిళ దారుణహత్య

**పాత నేరస్తుడిని అరెస్టు చేసిన పోలీసులు**

**బంగారు, వెండి నగలు స్వాధీనం**

**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 30** భర్త చనిపోయి ఒంటరిగా ఉంటున్న మహిళ ఒంటిపై ఉన్న బంగారు, వెండి నగల కోసం ఆమెను హత్య చేశారని కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఏప్రిల్ 20న కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలో జరిగిన లక్ష్మీ హత్య కేసును చేదించినట్లు బుధవారం విలేకరుల సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన లక్ష్మీ ఒంటరిగా జీవిస్తూ కూలీ పనులు చేసుకుంటూ ఉంటుంది. ఆమె కూతురు శిరీషకు వివాహం జరుగగా హైదరాబాద్ లో నివాసం ఉంటూ నిత్యం తల్లితో ఫోన్ లో సంభాషించేది. ఈ నెల 20న ఒంటరిగా ఉన్న లక్ష్మీ ఇంటి వద్దకు పాత నేరస్తుడు అయిన గ్యారబోయిన శ్రీకాంత్ మాటల్లో దించి ఇంట్లోనే చీరతో ఉరి వేసి హత్య చేశాడు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు, వెండి నగలతో పరారీ అయ్యాడు. తన తల్లి నుంచి రెండు రోజులు గడిచిన ఫోన్ రాకపోవడంతో 23న ఆమె కూతురు శిరీష పక్కింటి వారి ద్వారా వివరాలు సేకరించగా లక్ష్మీ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.



## బాల్య వివాహాలు చేస్తే
# కఠిన చర్యలు తప్పవు

**డిసిపిఓ మహేష్**



**ఆసిఫాబాద్, ఏప్రిల్30, (ప్రజాదర్బార్):**
బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిసిపిఓ మహేష్ పేర్కొన్నారు బుధవారం రోజున రెబ్బెన మండలం నర్లాపూర్ గ్రామంలో అమ్మాయికి వివాహం జరుగుతున్నట్లు తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి మరియు చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది ఆ గ్రామానికి వెళ్లి వివాహాన్ని నిలిపివేయడం జరిగింది. అమ్మాయిని కౌన్సిలింగ్ నిమిత్తం బాలల సంరక్షణ కమిటీ ఆదేశాల మేరకు సఖి కేంద్రానికి తరలించారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహ నిర్మూలలకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అదే విధంగా ప్రజలు పౌర సమాజం అందరూ బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని లేనిచో బాల్య వివాహ చట్టం 2006 ప్రకారం రెండు సంవత్సరాల నాన్బెలబుల్ శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు నిర్వహించిన ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్ల
# సమస్యను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభితో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 30( ప్రజా దర్బార్)**
వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలను రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో దింపేందుకు ఇబ్బందులు ఉన్నాయంటూ రైతులు తమ దృష్టికి తీసుకువస్తున్నారని లారీల సమస్యను, గోదాముల వద్ద నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం విక్రయంలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్కు సూచించారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై అధికారులు, పాల్గొన్నారు.

## బుసారెడ్డిపల్లిలో ఘనంగా
# బసవ జయంతి వేడుకలు

**మునిపల్లి,ఎప్రిల్30, ప్రజాదర్భార్ :**
మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని బుధవారం నాడు మునిపల్లి మండలంలోని బుసారెడ్డి పల్లి గ్రామంలో మహాత్మ బసవేశ్వర కమిటీ అధ్యక్షులు సభరాజు అధ్యక్షతన మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంతూరి శశికుమార్ మాట్లాడుతూ సమ సమాజం కోసం మహాత్ములు చేసిన సేవలు గొప్పవని వారి అడుగుజాడల్లో నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అందుకు ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే సమ సమాజం కోసం మహాత్ములు చేసిన సేవలు గొప్పవని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు సభ రాజు, మాజీ ఎంపీటీసీ ఉల్లిగడ్డల కుమార్, సమాజం పెద్దలు పట్లోళ్ల అంజన్న, మాజీ ఉపసర్పంచ్ లాడే రాములు, వార్డు మెంబర్ పడమటి కుమార్, గాండ్ల ప్రభు, పడమటి మాణిక్యం, పడమటి వీరేశం, పడమటి సంతోష్, పడిగిమ్మల బస్వరాజ్, మదుపతి అంజన్న స్వామి, మదుపతి వీరేశం స్వామి, నాయి కోటి సురేష్, పట్లోళ్ల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను
# సన్మానించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు

**మల్కాజిగిరి, ఏప్రిల్30, (ప్రజాదర్బార్):**
రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన అధికారులను బుధవారం ఘనంగా సన్మానించారు. రాచకొండ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఏఆర్ అంబర్ పేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ యండి. గౌస్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సాదిక్ అలీ, వాలంటరీ పదవి విరమణ పొందుతున్న ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ మనోహర్ రావు, ఎల్ బి నగర్ ఎస్సై జంగయ్య, కుషాయిగూడ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఖాజా జహీర్ఉద్దీన్ లను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్ చేతులు మీదుగా సన్మానించారు. ఈ



సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసు శాఖలో సమర్థవంతం గా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించారని అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని ఆయన సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ శ్రీమతి ఇందిర , అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ రవీందర్ రెడ్డి, సీఏఓ అకౌంట్స్ శ్రీమతి సుగుణ, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి హెచ్. భద్రారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మది ఏం లేదు అంతా ఆ నలుగురే
# అను కథనంతో ఆలస్యంగా స్పందించిన అమ్మ

**ప్రజాదర్బార్ దినపత్రిక కథనం ఎఫెక్ట్**

**ఆ నలుగురిలో ముగ్గురిని పక్కన పెట్టిన వైనం**

**మచ్చ తెచ్చే వారిని పక్కన పెడుతుందా...?**
**లేదా చెప్పుడు మాటలతోనే పక్కన పెడుతుందా...?**

**తొర్రూరు రాయపర్తి కొడకండ్ల దేవరుప్పల**
**పెద్ద వంగర మండలాల ప్రజల్లో ఆ నలుగురు కథనం పైన చర్చ**

**నిజమైన ప్రక్షాళనే అయితే పాలకుర్తి**
**నియోజకవర్గానికి అన్ని మంచి రోజులే...!**

**పక్కన పెట్టిన వారంతా... మరో వర్గంగా మారితే...!**
**అమ్మకు వర్గ పోరు తప్పదేమో...?**

**మరో వర్గం పెట్టకుండా నాయకులను**
**కార్యకర్తలను కాపాడుకుంటే అమ్మకు ఎదురు లేదు...!**


11
ప్రజాదర్బార్
అమ్మది ఏం లేదు...! అంతా.... ఆ నలుగురే....!!!!
మూన్నాళ్ళకే.. కొత్త కొత్త పంథాలలో దందాలు షురూ..
అమ్మ మెప్పుకోసం పార్టీని కాపాడిన వారిపై చాడీలు.
పాలకుర్తి నియోజకవర్గంలో ఏ డీలింగ్ జరిగినా వెలికట్ట శివారు అడ్డాలోనే..?
ఆ నలుగురి అడ్డాలో పగలు దందాలు... రాత్రి పార్టీలు ఆటలతో జల్సాలు.
ఆ నలుగురు చేసే దందాలలో అమ్మకు తెలిసింది ఒకటే....! తెలియనివి ఎన్నో...?
నెల రోజుల్లోనే ఆ నలుగురి అక్రమార్జన ఐదు కోట్ల పై మాటే...!
ఆ నలుగురి ఆగడాలను కట్టడి చేయకపోతే...! అమ్మ చరిత్రకు మాయని మచ్చేనా...?
అమ్మ స్పందించి ఆ నలుగురి అక్రమార్జనకు అడ్డుకట్ట వేసేనా...?

ప్రజాదర్బార్ www.prajadarbar.net Telangana - 13 Apr 2024 - Page 11

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) (తొర్రూరు) ఏప్రిల్ 30 (ప్రజాదర్బార్):**
గత సంవత్సరం ఏప్రిల్ 12న ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురితమైన “అమ్మది ఏం లేదు.. అంతా ఆ నలుగురే...!” అనే కథనానికి ఆలస్యంగా స్పందించి ఆ కథనంలో చెప్పిన ప్రకారం తనకు నియోజకవర్గానికి మచ్చ తీసుకువచ్చే వారిని కొందరిని ప్రక్షాళన చేయడం ప్రారంభమైంది.. ఆ నలుగురు కథనం ప్రకారం ముగ్గురిని ప్రక్షాళన జరిగింది.. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను సమన్వయ పరుచుకుంటూ పక్కన పెట్టిన వారి పక్కన కార్యకర్తలు చేరకుండా చూసుకుంటే అమ్మకు పాలకుర్తి అభివృద్ధికి ఎదురులేకుండా ఉంటుంది... కానీ అలా కాకుండా పక్కన పెట్టినవారు రెండవ వర్గంగా ఏర్పడితే మాత్రం అమ్మకు మరో తలనొప్పి మొదలైనట్టే...! అలా కాకుండా తమ పార్టీలోని కార్యకర్తలను సమన్వయ పరచుకుంటే రెండవ వర్గంగా ఏర్పడే అవకాశం ఉండదు. కొన్ని విషయాలలో అమ్మ కింది క్యాడర్ ను పంపకుండా తానే వెళ్లడం శ్రేయస్కరం కొన్ని విషయాలలో కింది క్యాడర్ ను పంపించకుండా తానే వెళితే శ్రేయస్కరమని అలా కాకుండా కింది కేడర్ను పంపించడం వల్ల కొంత ప్రజల్లో చెడ్డ పేరు మూట కట్టుకుంటుందని నియోజకవర్గంలోని నాయకులు యువకులు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉదాహరణకు నియోజక వర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల్లో అనుకోని సంఘటన జరిగితే నియోజకవర్గ పెద్దగా




ఉంటున్న అమ్మ వెళ్లి కనపడితే వారి గుండెల్లో నిలిచిపోయే అవకాశం ఉంటుంది కానీ కింది క్యాడర్ను పంపించడం వల్ల మేడం రాలేదని ఆవేదన వారి గుండెల్లో ఉంటుంది ఇది నియోజకవర్గంలోని ప్రజల్లో రోజు చర్చించుకుంటున్న అంశం ఈ విషయంపై అమ్మ స్పందించి... ముందు ముందు ఇలాంటివి మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. చాడీలు చెప్పే వారి మాటలు నమ్మకుండా నికార్సయిన మనసులతో రహస్య టీం ఏర్పాటు చేసుకోవాలి
– ఒకరిపై ఒకరు చాడీలు చెప్పే వారి మాటలు మరియు మాట్లాడుతున్నప్పుడు వీడియో రికార్డింగ్ లు చేసుకొని వచ్చే వారి ని నమ్మకుండా నికార్సయిన మేధావులతో ఓ రహస్య టీం ఏర్పాటు చేసుకొని వారి ద్వారా విచారణ చేసుకొని నిజమా కాదా అని తెలుసుకన్న తర్వాత చర్యలు తీసుకుంటే బాగుంటుంది. అలాకాకుండా చెప్పగానే నిజమో కాదో అని తెలుసుకోకుండానే పక్కన పెట్టడం వల్ల కూడా కొంత వరకు చెడ్డపేరు మూట కట్టుకునే అవకాశం ఉంటుంది.

అందుకని అమ్మ స్పందించి అన్ని విషయాలపై ఆచితూచి అడుగులు వేస్తూ తమ రాజకీయ జీవితానికి మరియు ప్రజలకు సేవ చేద్దామనుకునే తమ పేరుకు మచ్చ రాకుండా చూసుకునే బాధ్యత ఉంది. కావున పార్టీ నాయకులలో కార్యకర్తలను సమన్వయ పరుచుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే విధంగా ముందుకు వెళ్లడం వల్ల ఎలాంటి చెడ్డ పేరు మూటగట్టుకునే అవకాశం ఉండదని నియోజకవర్గంలోని పలు పార్టీల నాయకులు మేధావులు యువతి-యువకులు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## జోగులాంబ దేవస్థానం అభివృద్ధికి
# సమగ్ర ప్రణాళికతో పాటు అన్ని అంశాలకు అంచనాలు సిద్ధం

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా దర్బార్):**
బుధవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో, దేవస్థాన అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీలేఖ దేవస్థానం అభివృద్ధిపై పలు డిజైన్ ప్రతిపాదనలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారుదేవస్థానానికి సంబంధించి దిశానిర్దేశక బోర్డులు చారిత్రక ప్రాధాన్యతను ప్రతిబింబించేలా, పెద్ద అక్షరాలతో ఆకర్షణీయంగా రూపొందించేల, అంచనాను సిద్ధం చేసి ఒక వారంలోపుగా ఆర్ అండ్ బి శాఖకు అందించాలని అన్నారు. పుల్లూర్ జంక్షన్, అలంపూర్ చౌరస్తాలో “శక్తిపీఠం” మాన్యుమెంట్ను రూపకల్పన చేసి,తక్కువ నిర్వహణతో ఉండే ల్యాండ్స్కేపింగ్,రైలింగ్ కోసం అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. బస్ స్టాప్ ప్రజెంటేషన్లో చూపిన డిజైన్ ప్రకారమే నిర్మాణం, ఖర్చు అంచనాతో అమలు చేయాలన్నారు. ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి, సంగమేశ్వర, పాపనాశి ఆలయాలకు వెళ్లే అప్రోచ్ రోడ్లకు తగిన అంచనాలను సిద్ధం చేసి, నిర్మాణాన్ని దేవాదాయ శాఖ ద్వారా అమలు చేయాలని అన్నారు. సంగమేశ్వర ఆలయంలో పచ్చదనం పెంపుదల, ల్యాండ్స్కేపింగ్కు అవసరమైన చర్యలు తీసుకోవాలని పురావస్తు శాఖను సూచించారు. పచ్చదన సంరక్షణకు నీటి సరఫరా, తాగునీటి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ప్రతీ అంశానికి తగిన విధంగా ఖర్చు అంచనాలను సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందజేసి, వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులకు ఆదేశించారు.



ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీవో శ్రీనివాసరావు,ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి,ఆర్కిటెక్ శ్రీలేఖ,కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే, ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. తిరుపతి రావు, ఆర్ అండ్ బి ఈ.ఈ ప్రగతి, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్నగర్ ఏప్రిల్ 30 ప్రజా దర్బార్**

సన్న, చిన్నకారు, బడుగు బలహీన వర్గాలకి చెందిన రైతులకి ఉచితంగా న్యాయ సహాయం ప్రభుత్వం చేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం మేళ్లచెర్వు మండల కేంద్రంలో శ్రీ కస్తూరి వెంకటేశ్వర పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి -2025 చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని లోపాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో కమిటీ ద్వారా ప్రజల, మేధావులు, నిపుణులు ద్వారా అభిప్రాయాలు సేకరించి ముసాయిదాను పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి భూ భారతి చట్టం రూపొంధించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం గౌరవ ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా ప్రారంభించి 4 మండలాలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని, తదుపరి జిల్లాకి ఒక్క మండలం లో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూ భారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు.గతంలో గ్రామ స్థాయి లో భూ సమస్యలను పరిష్కరించేందుకు వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు ఉండే వారని ధరణి చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత వి ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటం తో రైతులు భూ సమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగితే మా దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్ళాలి అని చెప్పేవారని మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకి రావాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేశారు. భూ భారతి చట్టం అమలులోకి రాగానే వెంటనే భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రూల్స్ తయారు చేసారని రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు త హసీల్దార్ లకి, ఆర్డీఓ లకి వారి స్థాయి ని బట్టి అధికారాలు ఇవ్వటం జరుగుతుందని, ముఖ్యమైన అధికారాలు మాత్రమే కలెక్టర్ కి ఇస్తు అలాగే ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారులను నియమించి అధికారాలు వికేంద్రికరణ చేయటం జరుగుతుందని తెలిపారు.ధరణిలో పట్టా అమలులో ఏమైనా తప్పులు దొర్లితే సవరణ కి అవకాశం లేకుండా కోర్ట్ ల ద్వారానే పరిష్కరించాలసి ఉండేదని తెలిపారు.కానీ భూ భారతి ద్వారా తహసీల్దార్ వద్ద పొరపాటు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద పొరపాటు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేయవచ్చు అని తెలిపారు.పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు,సర్వే నెంబర్ లో ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ నమోదు అయిన భూముల తొలగింపు, కబ్జా లో ఉండి పాత పాస్ పుస్తకం ఉండి ప్రస్తుతం ఆన్ లైన్ లో లేకపోవటం లాంటివి భూ భారతి ద్వారా సమస్యలకి శాశ్వత పరిష్కారం చూపి వారికి భూ హక్కులు కల్పించి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు.

సాగు చేస్తూ ఇనాం, సీలింగ్, 13 బి, 38 ఈ, ఓ ఆర్ సి లాంటి పట్టాలున్న వారి పేర్లు రికార్డులు నందు నమోదు చేసి నూతన పాస్ పుస్తకాలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

ఒక తెల్ల కాగితం ద్వారా పెద్ద మనుషుల మధ్య కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధికరణ చేయుటకి సాదాబైనామా ద్వారా 2020 లో దరఖాస్తులు స్వీకరించారు కానీ ధరణి చట్టం వల్ల అమలు కాలేదు.ఇప్పుడు భూ భారతి ద్వారా సాదాబైనామా ధరఖాస్తులు ఆర్డీఓ క్షేత్ర స్థాయి లో పరిశీలించి న్యాయమైన వాటిని క్రమబద్ధికరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తారని, అలాగే గతంలో 13 బి సర్టిపికెట్ పొంది సాగు చేస్తున్న రైతులకి పట్టాదార్ పాస్ బుక్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీ లు వేసి రక్షించటం జరుగుతుందని తెలిపారు.

ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతి లో మాత్రం కోర్ట్ వివాదం ఉన్న వారి భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు.

ధరణిలో వారసత్వం భూములు పట్టా మార్పిడి చేసేటప్పుడు కొంత మంది వారసులు మాత్రమే వచ్చి భూమిని పట్టా చేపించుకునే వాళ్లు అని తర్వాత మిగిలిన వారసులు వచ్చి మాకు తెలీయకుండా కొంతమంది మాత్రమే పట్టా చేపించుకున్నారని పిర్యాదు చేస్తే మా పరిధిలో లేదు కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లు చెప్పేవారు అని కానీ భూ భారతి ద్వారా క్షేత్ర స్థాయి లో విచారణ చేపట్టి వారసులు వివరాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే భూమి పట్టా మార్పిడి జరుగుతుందని అప్పటికి ఏమైనా సమస్య ఏర్పడితే తహసీల్దార్ వద్ద ఏమైనా తప్పు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద తప్పు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేసేలా రెండు అంచేలా అప్పీల్ వ్యవస్థను భూ భారతిలో పొందుపర్చారని అన్నారు.రిజిస్ట్రేషన్ లావాదేవీలు చేసేటప్పుడు కొన్న భూమికి,అమ్మినవారి మిగిలిన భూమికి,హద్దులతో కూడిన మ్యాప్ ని పాస్ పుస్తకాలలో ప్రింట్ ఇస్తామని తెలిపారు.మనుషులకి ఆధార్ నెంబర్ వల్లె భూములకి భూధార్ యూనిక్ నంబర్ ఇస్తారని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.రెవిన్యూ బృందాలు గ్రామాల వారీగా భూ సమస్యలు పరిశీలించి రైతులకి మేలు జరిగేలా పాస్ పుస్తకాలు జారీ చేయటం జరుగుతుందని తెలిపారు.సమావేశం కి వచ్చిన ప్రతి ఒక్కరు భూ భారతి చట్టం గురించి తెలియని ప్రజలకి చెప్పాలని సూచించారు.

తదుపరి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి చట్టం రూపొదించారాని తెలిపారు. ధరణి అమలు తర్వాత వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు రద్దు కావటం, తహసీల్దార్ లకి అధికారాలు లేకపోవటంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు.ధరణిలో చిన్న చిన్న సమస్య లకి కోర్టుల చుట్టూ రైతులు తిరిగినారని భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ చేర్చారని తెలిపారు. మేళ్లచెర్వు మండలంలో 1620 సాదాభైనామా ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని క్రమబద్ధికరించి రికార్డులలో నమోదు చేసి వారికి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు గ్రామపాలనాధికారులు రాబోతున్నారని జూన్ 2 తరువాత భూ సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కరించటం జరుగుతుందనితదుపరి మేళ్లచెర్వు తహసీల్దార్ జ్యోతి పిపిటి ద్వారా భూ భారతి చట్టంను రైతులకి క్లుప్తంగా సెక్షన్ ల వారీగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు,మండల స్పెషల్ అధికారి పద్మ,ఎంపిడిఓ ఖాజా ఆజగర్ అలీ,మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ ముఖ్,పి ఎ సి ఎస్ చైర్మన్లు శంబిరెడ్డి, రవీందర్ రెడ్డి, కోటిరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ శంబిరెడ్డి రెవిన్యూ సిబ్బంది, పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జర్నలిస్టుల డబుల్ బెడ్‌రూమ్‌ల కొరకు బిజెపి మహాధర్నా

**సొంత నియోజకవర్గ జర్నలిస్టుల సమస్యలు పట్టని మంత్రి కొండా సురేఖ**

**జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి**

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 30:**

తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడి వారి రాతలతో ప్రజల్లో చైతన్యం నింపిన జర్నలిస్టులకు డబుల్ బెడ్రూమ్స్ ఇండ్ల స్థలాలు కేటాయించకపోవడం సిగ్గుచేటని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు.

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి ఆడేపు వెంకటేష్ అధ్యక్షతన బుధవారం బాలసముద్రం ఏకశిలా పార్క్ వద్ద వరంగల్ జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ కొరకై మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని అలాంటి జర్నలిస్టుల సమస్యలను గత పాలకులు పట్టించుకోలేదు అంటే ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ దేశాయిపేట ఇండ్ల ముందు నిరాహార దీక్ష చేపట్టిన వారికి మద్దతుగా బీజేపీ మద్దతు ప్రకటించి ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలనీ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ కలలను నిజం చేస్తూ డబుల్ బెడ్ రూమ్ లను గత బిఆర్ఎస్ కేటాయించినా ఇండ్లు ఇవ్వలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులు కావస్తున్న జర్నలిస్టులకు నీడ ఇవ్వ లేకపోయిందని విమర్శించారు. జర్నలిస్టులకు ప్రజాలకు ప్రతినిధులకు మధ్యగా జరిగే సమాచారాన్ని తెలియపర్చే వారు జర్నలిస్టులు వారికి పేపర్ సంస్థ నుండి చాలీచాలని వేతనాలతో కుటుంబంతో జీవనాన్ని గడుపుతున్నారు ఇంటి అద్దె కట్టలేక నాన్న అవస్థలు పడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అప్పుడున్న రాజకీయ పరిణామాలు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం వలన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. . ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడం సబబేనా అంటూ వరంగల్ తూర్పులో వర్కింగ్ జర్నలిస్టులు నిరాహార దీక్షలు చేపట్టారు. సమస్య శాంతియుతంగా పరిష్కారం కాకపోతే నగర నడిబొడ్డున తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామన్నారు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాపాలన ప్రభుత్వం స్పందించి తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు త్వరగా కేటాయించాలని కోరారు. వరంగల్ తూర్పు జర్నలిస్టులను గత బారాస ప్రభుత్వం వారి ఎదుగుదలకు వాడుకున్నారు తప్ప జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కోట్ల రూపాయల నిధులతో దేశాయిపేటలో 200 పడకల గదులను నిర్మించారని 12 ఏప్రిల్, 2021 రోజున వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం డబల్ బెడ్రూంలు భూమి పూజ చేసిన అప్పటి మంత్రివర్యులు కేటీఆర్ రెండు ఏండ్లలో 12 కోట్లు ఖర్చు పెట్టి, మొత్తం మూడు ఎకరాల భూమిలో, రెండు ఎకరాల్లో మొత్తం 9 బ్లాకులు కలిపి 200 డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తి చేసి నాటి ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, తేదీ 17 జూన్, 2023 నాడు నిర్మాణం పూర్తి చేసిన డబల్ బెడ్ రూం లు, అట్టహాసంగా శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం చేసి, ఆరుగురు జర్నలిస్టులకు గృహ ప్రవేశం చేపిచ్చి తిరిగి లాక్కున్నారని అన్నారు. ఇదంతా ప్రస్తుత మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖకు తెలుసునని కావాలని దురుద్దేశంతో వరంగల్ తూర్పు జర్నలిస్టుల పైన కక్ష కట్టి వారికి దక్కాల్సిన డబుల్ బెడ్ రూమ్ ను దక్కకుండా చేస్తుందని తన సొంత నియోజకవర్గంలో ప్రజా సమస్యలను వెలికి తీసే జర్నలిస్టులకు న్యాయం చేయని మంత్రి రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల కొరకు అని పేర్కొన్న అప్పటి ప్రభుత్వం. రెండు ఏండ్లుగా నిరుపయోగంగా ఉండటం వలన చాలా వరకు కిటికీలు, ఎలెక్ట్రిక్ పరికరాలు, డోర్ లు, పైపులు ధ్వంసం అయ్యాయి. వాటర్ ఇంటెక్స్ ట్యాంక్ లు మాయమయ్యాయి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన తీరు మంత్రికి కనిపించడం లేదా అని విమర్శించారు.

**వరంగల్ జర్నలిస్ట్ ఐకాస ప్రధాన డిమాండ్లు**

**అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలి.**

**జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పరిమితి రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి.**

**అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో (%జీనూ%) పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలి.**

వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని అలాగే పలు డిమాండ్లతో వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారికి భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ & ప్రింట్ మీడియా మిత్రులు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, మాజీ పూర్వ జిల్లా అధ్యక్షులు చాడ శ్రీనివాసరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , గురుమూర్తి శివకుమార్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, కార్పొరేటర్ చాడ స్వాతి, కార్యక్రమ ఇన్చార్జ్ శ్రీరంగం సాగర్, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు, బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన ఎస్సైని సన్మానించిన మంత్రి సీతక్క

**పదవీ విరమణ సహజం**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 30(ప్రజాదర్బార్):**

ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ గార్డెన్ లో ఎస్సైగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన లక్ష్మారెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పదవి విరమణ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్సైగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన లక్ష్మారెడ్డి ని సీతక్క శాలువా కప్పి గజమాల తో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన లక్ష్మారెడ్డి ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబానికి దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని, సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 30.**

భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ రామ్ నగర్ లోబుధవారం జరిగిన శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవ కార్యక్రమంలోభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్యక్రమాన్నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ పోచమ్మ తల్లి దీవెనలు అందరి పైన ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ శ్రీ బసవేశ్వర ఆశయ సాధనకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి(భువనగిరి) ఏప్రిల్ 30 (ప్రజాదర్బార్)**

సమాజంలోని మూఢాచారాలను పారద్రోలి, కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంపై అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు అని, బసవేశ్వరుడు జగత్ గురువుగా వారు చూపిన మార్గంలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఒకరినొకరు పరస్పరం గౌరవించుకుంటూ వారు ఇచ్చిన శాంతి సందేశం పాటించినట్లయితే ఉద్రిక్త వాతావరణం ఉండదని అన్నారు. బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెలవాల్సిన అవసరం ఉందన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ సమాజ చైతన్యానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, వివిధ కుల సంఘ నాయకులు, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
THURSDAY, 1 MAY 2025

సమాజంలో కుల వ్యవస్థను,వర్ణ భేధాలను సమూలంగా

## నిర్మూలించిన మహానుభావుడు బసవేశ్వరుడు

### ఘనంగా బసవేశ్వరుని 892వ జయంతి వేడుకలు

### మహాత్మా బసవేశ్వరుడికి విశిష్ట పూజలు

**పరిగి,ఏప్రిల్ 30(ప్రజాదర్బార్)**

తొలి సంఘ సంస్కర్త, అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడి 892వ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం చౌడపూర్ మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో బసవ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు.అదే విధంగా మండల పరిధిలోని



చౌడపూర్, మందిపాల్ , మరికల్ గ్రామాల్లో మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి వేడుకలను జరుపుకున్నారు. బసవ జయంతి సందర్భంగా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో శివాలయాల్లో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.. బసవేశ్వర చిత్రపటాలకు విశిష్ట పూజలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవస్థను, లింగ వివక్షతను, వర్ణ బేధాలను సమూలంగా నిర్మూలించి వ్యతిరేకించి,కాయకమే కైలాసమని,దేవుడు మనిషిలోనే ఉన్నాడని తెలిపిన మహానుభావుడు బసవేశ్వరుడని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని,బసవ నియమాలను మ,బసవ పురాణాలను స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రభులు, ఎంపీడీవో సోమలింగం, డిప్యూటీ తహసిల్దార్ వెంకటాచారి,సూపరిండెంట్ రమేష్,మండల వీరశైవ సమాజం పెద్దలు మఠం రాజశేఖర్,మఠం చంద్రశేఖర్, జి.రాజశేఖర్,ఎ.శివకుమార్, ఆనంద్, డా.శరభలింగం,కోకటం శివశంకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ.అశోక్ కుమార్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ జడ్పీటిసి రాందాస్ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు యాదవ్,పిఆర్టియు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,కొత్త రంగారెడ్డి,మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పరిగి అశోక్, వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు ఎస్.వీరేశం, శశిధర్, జి.అశోక్,చౌదరి శేఖర్, నాగలింగం, రాజలింగం, విజయ్,గౌరీ శంకర్,శరత్, వినయ్, చంద్రకాంత్, మణికంఠ, భరత్,శివానంద్, పలు సంఘాల నాయకులు గోపాల్ నాయక్ మాసయ్య, సలీం, రాజ నాయక్, పాండురంగయ్య,రాజశేఖర్, రాము, రమేష్, సంపత్, బాలు, నజీర్,కుమార్,దాసు, గోపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## పదో తరగతి 2025

## ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్

**ప్రజాదర్బార్,కరీంనగర్ :**

సంచలనాత్మక ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు రావడం పట్ల ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష ఏదైనా ఫలితం ఏదైనా అగ్రస్థానం అల్ఫోరేనని మరోసారి నిరూపించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు వార్షిక ప్రణాళిక ప్రారంభంలోనే పలు సూచనలను ఇవ్వడం జరుగుతుందని ఆ సూచనలను కఠినంగా అమలుపరిచి విద్యార్థుల్లో విజయ రహస్యాన్ని పెంపొందిస్తామని తెలిపారు. బుధవారం విడుదల చేసిన యస్.యస్.సి ఫలితాలలో పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులతో ఘన విజయం సాధించారని బి. సాత్విక్ 589, ఎ. విష్ణుప్రియ, కె.శివరాణి, 588, కె. ఐశ్వర్య 587, యన్.సాత్విక్, ఎ. అన్విత్ 586,వి. అక్షర, జి. సహస్ర, సిహెచ్ ఆశ్రయ, టి. చరన్, వి. అక్షర 585, టి. అక్షర, జి.శ్రీమేదా, వి.శివచరణ్, పి. గణేశ్, యన్. మధుశాలిని, కె. వినయ్ 584, ఎన్.నేహా,టి. నిత్య, జి. అఖిలా రెడ్డి, కె. ప్రణయ్, పి.అఖిల్ రావు 583, జి.సహజ 582, డి. విశ్వతేజ, కె. శోభన, కె.ఆలియా, యం.హర్షి, జి. ఐశ్వర్య, టి. కిషోర్ 581, యం. శృతకీర్తి, యం.డి. ముఖీత్, అర్. మౌనిమా, కె.సహస్ర రెడ్డి, వి. బృహతి, ఎ.రంజిత్ రెడ్డి, కె. సుకృతి 580 మరియు తదితర విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఘణవిజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు.

1140 విద్యార్థులకు గాను 861 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని 35 మంది విద్యార్థులు 580 మార్కులకు పైగా, 110 మంది విద్యార్థులు 570 మార్కులకు పైగా మరియు 341 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులను, అల్ఫోర్స్ విద్యా సంస్థలను అగ్రభాగాన నిలిపినందుకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ పుష్పగుచ్ఛాలతో పాటు స్కోరు కార్డ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది. తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




## హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

### తెలంగాణ రాష్ట్ర సాధు సంతుల ప్రతినిధి

### కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి

### సంగ్రామ్ మహారాజ్

**ప్రజా దర్బార్, పెద్ద శంకరంపేట్, ఏప్రిల్ 30**

పేటలో సామూహిక సహపంక్తి భోజనం చేసిన స్వామీజీలు పెద్ద శంకరంపేట్ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర సాధు సంతుల ప్రతినిధి కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి



సంగ్రామ్ మహారాజ్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామాజిక సమరసత అభియాన్ కార్యక్రమంలో భాగంగా తిరుమలాపూర్ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా స్వామీజీలతో శోభాయాత్ర నిర్వహించారు.. అనంతరం భవాని మందిరంలో అన్ని కుల సంఘాల గ్రామ పెద్దలతో స్వామీజీల తో పాటు యువకులు సామూహిక సహపంక్తి భోజనం చేశారు.. అనంతరం ఏర్పాటుచేసిన సభలో సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయా లను ప్రకృతిని సమరసత్ను కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు.. హిందువులందరూ జాగృతం కావాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సామాజిక సమరసత కన్వీనర్ ధనుంజయ్ మాట్లాడుతూ శ్రీరాముడు శ్రీకృష్ణుడు నడయాడిన వేద భూమి ధర్మ భూమి భారతదేశం అని వివరించారు.. ప్రస్తుత పరిస్థితుల్లో హిందూ సమాజాన్ని జాగృతం చేయడంతో పాటు గడప లోనే కులం .. గడప దాటితే హిందువులం అనే సామాజిక సమరసత భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించాలన్నారు.. ఈ కార్యక్రమంలో స్వామీజీలు శంకర్ స్వామి మహారాజ్.. అంబికా శివయోగి మహారాజ్.. విశ్వాత్మానంద గిరి మహారాజ్.. శాంతానంద



స్వామి మహారాజ్.. విహెచ్ పి ప్రఖండ అధ్యక్షులు కన్నయ్య శివశంకర్.. బాధ్యులు సంతోష్ కుమార్. సురేష్.. గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.



### పలు శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

## పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**ఏప్రిల్ 30 ప్రజా దర్బార్**
**పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్**

ముష్టిపల్లి గ్రామం కారోబార్ నరేష్ వివాహ ఆహ్వానం మేరకు హాజరై అక్షింతలు వేసి వదువరులను ఆశీర్వదించారు... లిమాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మహాసముద్రం గ్రామం బండారి నిరంజన్ గౌడ్ వివాహ వేడుక ఆహ్వానం మేరకు సింగోటం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వరుడు బండారి వెంకటేష్ వధువు శ్వేత సాయి గారి పెళ్లికి హాజరై ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కల్వకోలు గ్రామం పట్నం మహేష్ నూతన గృహప్రవేశం కార్యక్రమం ఆహ్వాన మేరకు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగాని పట్నం మహేష్ శాలువతో శాలువాతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు జొన్నలబొగూడ గ్రామం బద్రు నాయక్ కుమార్తె వివాహానికి హాజరై య్యారు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పెద్దకార్వముల గ్రామం ధీరం సుదర్శన్ రెడ్డి ఆహ్వానం మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వైభవ్ గార్డెన్ లో వధువు స్నేహ రెడ్డి సతీష్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమాలలో పెద్దకొత్తపల్లి మండలం మాజీ సింగల్ విండో చైర్మన్ డి బాలస్వామి, కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ లు డి రవికుమార్, బద్య నాయక్,మాజీ సర్పంచ్ లు వి సత్యం, పగడాల చిన్నయ్య, మాజీ ఉప సర్పంచ్ వి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గాదరి చంద్రశేఖర్, శ్రీనివాస్, మడ్డి ఇమామ్ గౌడ్,ఎండీ నిరంజన్, గోరెంట్ల సుధాకర్ పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు

## గన్ని సంచుల కొరత లేకుండా చూడాలి

### ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

### మిల్లర్లు లోడింగ్, అన్లోడింగ్

### విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**పటాన్ చెరు, ఏప్రిల్ 30, (ప్రజాదర్బార్):**

గన్ని సంచుల కొరత లేకుండా చూడాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులు ఆదేశించారు. బుధవారం జిన్నారం మండల కేంద్రంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ/సెర్ప్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. గన్ని సంచుల కొరత, హమాలీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, మిల్లర్లు లోడింగ్, అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లలో ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలించి, సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించలన్నారు. రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరి చూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారూ. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, పటాన్ చెరు నియోజకవర్గ ప్రత్యేఅధికారి దేవుజా, ఆర్డిఓ రవీంధర్ రెడ్డి, తహసిల్దార్ బిక్షపతి, రెవెన్యూ అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## యువత ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలి

### చేతి వృత్తులవారు

### టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

### జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్

### గుడిపూడి నవీన్ రావు

**మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 30 :-**

యువత ఉద్యోగాల సాధన పైనే కాకుండా వ్యాపారాల నిర్వహణపై కూడా దృష్టి సారించి, ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు.బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలో చోడోజు వీరభద్రా చారి నూతనంగా ఏర్పాటుచేసుకున్న ఉడ్ క్రాఫ్ట్ ఫర్నిచర్ షాప్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల సరిహద్దు కేంద్రమైన మరిపెడ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందనన్నారు. పట్టణంలో యువత సరైన ప్రణాళికతో వ్యాపార రంగంలోకి దిగితే సులువుగా విజయం సాధించవచ్చని తెలిపారు.వ్యాపారాల నిర్వహణతోనే త్వరగా ఆర్థిక అభివృద్ధి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



ఇప్పటికే అనేక రకాలైన వ్యాపార సంస్థలు పట్టణంలో నెలకొని ఉన్నాయని, నూతనంగా ఏర్పాటైన శ్రీ వీరభద్ర ఉడ్ క్రాఫ్ట్ వర్క్ షాప్ వినియోగదారుల ఆదరణ పొంది వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా చేతి వృత్తుల వారు టెక్నాలజీ ని అందిపుచ్చుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న,బీఆర్ ఎస్ జిల్లా నాయకులు తేజావత్ రవీందర్, మాసబత్తిని సతీష్,రేఖ వెంకటేశ్వర్లు, పానుగోతు వెంకన్న, కత్రోజు వెంకటా చారి, మాజీ ఎంపీటీసీ శ్రీరాముల రాములు, కట్టోజు అంజయ్య,రాగి సైదాచారి, బుచ్చయ్య,సీతయ్య, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజాదర్బార్)**

ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందుతున్న షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, యువజన క్రీడల అధికారి హనుమంతరావు, యాలాల్ తహసిల్దార్ అంజయ్య లకు జిల్లా యంత్రాంగం తరఫున పదవీ విరమణ ఆత్మీయ సన్మానం చేశారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలకు సేవ చేసే అదృష్టం ప్రతి ఒక్కరికి రాదని, ఆ అదృష్టం ప్రభుత్వ ఉద్యోగుల కు రావడం అదృష్టమన్నారు. ఉద్యోగ బాధ్యతలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో తృప్తిని కలిగిస్తుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మీరు అందించిన సేవలను పరిగణలోకి తీసుకొని అవసరమైన సమయంలో మీ సేవలను తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ

### ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యం ముఖ్యం

### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

సభ్యులతో గడపాలని అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న వ్యవసాయ, సామాజిక కార్యక్రమాలతో ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్, డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డీఈఓ రేణుకా దేవి లతో పాటు వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని వారిని శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.



# త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు



### భూభారతి'తో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం

### రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

### వ్యక్తికి ఆధార్ భూమికి భూదార్

### జియో కోఆర్డినేషన్ తో భూ పటం, సరైన సరిహద్దులు

### ఉచిత న్యాయం

### కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పటాన్ చెరు, ఏప్రిల్ 30, (ప్రజాదర్బార్):**

నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ -2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.

గుమ్మడిదల, జిన్నారం మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై బుధవారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధరణి రికార్డులను భూ భారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు.

భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు.

ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని



వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, పఠాన్ చెర్వు నియోజకవర్గం ప్రత్యేఅధికారి, దేవుజా, ఆర్డిఓ రవీంధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , తహసిల్దార్లు పరమేష్, బిక్షపతి రెవెన్యూ అధికారులు,రైతులు, రైతు సంఘాలు, మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి తరానికి బసవేశ్వరుని బోధనలు ఆదర్శప్రాయమైనవి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

నేటి తరానికి బసవేశ్వరుని బోధనలు ఆదర్శప్రాయమైనవి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. బసవేశ్వరుని జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లోపల బసవేశ్వరుని విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తుల జీవితాలను సమాజ ఘమనాన్ని ప్రభావితం చేసే విధంగా బసవేశ్వరుడు తన సొంత ఒరవడిలో కొత్త ధర్మాన్ని సృష్టించారని అన్నారు. అదే లింగాయత్ ధర్మమని, అనాదిగా వస్తున్న మూడ నమ్మకాలను, ఆచారాలను బసవేశ్వరుడు తీవ్రంగా ఖండించారన్నారు. పూర్వం మహిళలకు, అణగారిన వర్గాలకు, ధార్మిక, సామాజిక, ఆర్థిక, హక్కులు ఉండేవి కావని, బసవేశ్వరుని ఆగమనంతో అందరూ అన్ని బంధాల నుండి విముక్తి పొందారని తెలిపారు. వర్గ, వర్ణ ,లింగ భేదాలను చెంచి ఒక నూతన సమయాన్ని ఆయన స్థాపించారని, సమాజ నిర్మాణంలో ఆయన దారిని కథ నాయకత్వం ఇన్ని శతాబ్దాల తర్వాత కూడా స్ఫూర్తిని ఇస్తూనే ఉన్నాయన్నారు. బసవేశ్వరుడు సమ సమాజ స్థాపనకై దేవుడినే భక్తుడి వద్దకు తీసుకురావడానికి ఇష్ట లింగాన్ని కనిపెట్టారని, పరమశివునికి ప్రతిరూపమైన ఇష్ట లింగాన్ని చేతికిచ్చి గుడి సాంస్కృతిని, కుల వ్యవస్థను అంతముందించారని అన్నారు. అగ్రవర్ణాల వారు నిన్న జాతుల వారిని, అణగారిన వర్గాల వారిని గుడిలోకి రానివ్వనప్పుడు ఆ గుడిలోని లింగాన్ని తెచ్చి వారి ఒడిలోన ఉంచిన మహనీయుడు బసవేశ్వరుడని అన్నారు. నేడు మనం ఆచరించే యోగాను ఆనాడే ఆయన తన ఇష్ట లింగ పూజలో జత చేశారని గుర్తు చేశారు. హంసహారాన్ని తెదించి శాకాహారాన్ని స్వీకరించడం ఇష్టలింగ ధారణ, ఇష్టలింగ పూజ, ఇదే బసవేశ్వరుడు సూచించిన భక్తి మార్గమని, సామాజిక వ్యవస్థలో సమానత్వం ఉండాలని మనుషుల మధ్య మతాల మధ్య



సామరస్యం ఉండాలని ఆకాంక్షన ఆయన కుల మతాల మధ్య విభేదాలను తెంచి ధార్మిక, రాజకీయ, ఆర్థిక హక్కులను కల్పించి నూతన సమాజ ఒరవడికి శ్రీకారం చుట్టి నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ వీరశైవ సంప్రదాయాన్ని మహోత్సవంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప భక్తుడు బసవేశ్వరుడు అన్నారు. లింగాయత్ ధర్మ సృష్టికర్త అయిన మహాత్మా బసవేశ్వరుడు మహా మానవతావాది, సంఘసంస్కర్త, కుల, మత, వర్గ,వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి క్రీస్తుశకం 12వ శతాబ్దంలోనే పూనుకున్న సాంఘిక విప్లవకారుడు అన్నారు. స్త్రీ పురుష అసమానతలను తొలగించడానికి కృషిచేసిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మీడియా కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు గుండా మనోహర్, ప్రవీణ్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆర్ ఇందిర పాల్గొన్నారు.

## ఉప్పల్ టిడిపి అధ్యక్షుడుగా

# తిక్క ప్రకాశ్ ఏకగ్రీవ ఎన్నిక





**ఉప్పల్: ఏప్రిల్ 30 (ప్రజా దర్బార్ ప్రతినిధి )**

ఉప్పల్ డివిజన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడుగా తిక్క ప్రకాశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప్పల రామస్వామి ఫంక్షన్ హాల్ లో జరిగిన మేడ్చల్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది.

తెలుగు దేశం పార్టీకి పూర్వవైభవాన్ని తెచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రకాశ్ కోరారు. వచ్చే జిహెచ్ఎంసి. ఎన్నికలలో టిడిపి బలం చూపించాలని ప్రకాశ్ అన్నారు. మేడ్చల్ జిల్లాలో లక్షాఇరవైవేల మంది టిడిపి సభ్యత్వ నమోదు జరిగిందని తెలుస్తోంది. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి ఇన్చార్జి కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే నరసింహులు అధ్యక్షతన డివిజన కమిటీల ప్రక్రియ జరిగింది. అంతే కాకుండా డివిజన్లలో కీలక బాధ్యుల ఎంపికలు కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ ఉప్పల్ హబ్సిగూడ రామంతపూర్ డివిజన్ల పదాధికారులు హాజరయ్యారు.

## పదవ తరగతి ఫలితాల్లో

# మానేరు విద్యార్థుల విజయకేతనం

**ప్రజాదర్బార్, కరీంనగర్ :**

పదవతరగతి వార్షిక ఫలితాల్లో కరీంనగర్, జగిత్యాలలోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్వితీయ మార్కులను కైవసం చేసుకొని విజయకేతనం ఎగురువేసినట్లు విద్యాసంస్థల అధినేత కదారి అనంతరెడ్డి



తెలిపారు. పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించి సత్తా చాటినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థలకు చెందిన జి లాస్య ప్రియ 576 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందన్నారు. ఎస్ బీ విష్ణుశ్రీ 575 మార్కులు, జి ప్రజ్ఞ 574 మార్కులు, డి మహిత, ఆర్ నందితలు 566 మార్కులు, ఎ విక్రమ్ రాజ్ 563 మార్కులు, పి పవన్ తేజ్ 562 మార్కులు, డి స్వరిత్ రాజ్ 560 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా 46 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 105 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా తెలుగులో ఏ1 గ్రేడ్‌ను 28 మంది, హిందీలో 25 మంది, ఇంగ్లీష్‌లో 22 మంది, గణితంలో 24 మంది, సైన్స్‌లో 16 మంది, సోషల్‌లో 17 మంది విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం విద్యాసంస్థల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను బుదవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత కదారి అనంతరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మానేరు విద్యా సంస్థల విద్యార్థులు స్టేట్ లెవల్ మార్కులను కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేవలం విద్యలోనే అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సెమ్స్ ఒలంపియాడ్‌లో మానేరు విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంక్‌లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కదారి సునీతా రెడ్డి తో పాటు ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.

## పడాల రాహుల్‌పై క్రమశిక్షణ

# చర్యలు తక్షణమే తీసుకోవాలి

### కరీంనగర్ మండల అధ్యక్షుడు గట్టు ప్రశాంత్ గౌడ్ డిమాండ్



**ప్రజాదర్బార్,కరీంనగర్ ప్రతినిధి:**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత విస్తృత స్థాయి సమావేశం లో RTA మెంబర్ పడాల రాహుల్ గౌడ్ ప్రవర్తించిన తీరు పార్టీ కి నష్టం కలిగించేలా ఉందని, ఇది పార్టీ క్రమశిక్షణ నియమాలకి విరుద్ధంగా ఉందని వెంటనే పడాల రాహుల్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు గట్టు ప్రశాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ మొన్నటి సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ గారు తన ఆవేదనని మరియు కార్యకర్తల్లో ఉన్న బాధని వేదిక మీద జిల్లా ఇంచార్జ్ ల ముందు చెప్పుకుంటుంటే... రాహుల్ అనవసరంగా కల్పించుకొని పురుమల్ల శ్రీనివాస్ మీదకి దూసుకు పోతూ ఉద్దేశ్యపూర్వకంగా కార్యక్రమాన్ని రచ్చ రచ్చ చేశాడని దీని వల్ల పార్టీ ప్రతిష్ట బజారుకు వచ్చినదని అధిష్టానానికి తెలిపారు. రాహుల్ గతంలో %చీూఖ×% లో పని చేసినపుడు డబ్బులు వసూల్ చేసి సస్పెండ్ అయ్యాడని గుర్తు చేస్తున్నామన్నారు. ఇప్పుడు కూడా యువజన కాంగ్రెస్ ని వర్గాలుగా విడగొట్టి ఆర్గనైజేషన్ ని భ్రష్టు పట్టిస్తున్నాడని అన్నారు. %ఖు% మెంబర్ అయ్యాక అతను చేస్తున్న ప్రతి వసూల్ మీద పూర్తి ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు. రాహుల్ వైఖరి మొదటి నుండి పార్టీ లో వివాదాస్పదంగానే ఉందని పార్టీ పెద్దలకి విజ్ఞప్తి చేశారు. అతని దృష్టి పార్టీ కార్యక్రమాల మీద కన్నా... వ్యక్తుల మీద వ్యక్తిగత కార్యక్రమాలకు ఆసక్తి చూపుతాడని కొత్తగా వచ్చిన యువజన కాంగ్రెస్ నాయకత్వాన్ని తప్పు దారిలో నడిపించడానికి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. తొందరలో పార్టీ పెద్దలను కలిసి ఆధారాలతో సహా పిర్యాదు చేస్తామని అన్నారు.

## 1వ వార్డులో జై బాబు,

# జై భీమ్, జై సంవిధాన్

**కల్వకుర్తి ప్రజా దర్బార్ ఏప్రిల్ 30**

ఏఐసీసీ, పిసిసి పిలుపు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలమేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒకటవ వార్డు లో బుధవారం ఉదయం 7.00 గ లకు జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి వీధిలో ప్రతి గడపకు కరపత్రాలు పంచుకుంటూ




జై బాపు, జైభీమ్, జై సంవిధాన్,జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ప్రజలకు చేస్తున్న అభివృద్ధి గురించి వార్డు ప్రజలకు కాంగ్రెస్ నాయకులు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి , నాయకులు జగన్, బాలు నాయక్, పుస్తకాల రాహుల్,నాని, ఆంజనేయులు యాదవ్, రేష్మ,ఆరిఫ్,శేఖర్, సింహారెడ్డి, సోమ్లానాయక్,శివ,శ్రీకాంత్,శ్రీధర్ రెడ్డి, నరేష్,రఘుపతినాయక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 'పది' ఫలితాలలో

# మహాత్మ జ్యోతి బాపూలేలో 100% ఉత్తీర్ణత

**శాయంపేట, ఏప్రిల్30, ప్రజాదర్బార్ :**

బుధవారం విడుదలైన పది ఫలితాలలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకి చెందిన విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంజెపి ప్రిన్సిపాల్ రేవతి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో 73మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 73 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించిన విద్యార్థి భయ్యా మహేష్, 560 మార్కులు



గుర్రపు అక్షయ్ కుమార్ సాధించగా 500 పైన 38 మంది విద్యార్థులకు వచ్చాయని తెలిపారు. పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం హర్షనీయమని, వచ్చే సంవత్సరం మరింత అద్భుత ఫలితాలు సాధిస్తామని ప్రిన్సిపాల్ రేవతి ధీమా వ్యక్తం చేశారు.

## 10ఫలితాల్లో జిల్లా

# మొదటి స్థానం సాధించిన డి.కారుణ్య

**గోవిందరావు పేట,ఏప్రిల్ 30 (ప్రజాదర్బార్):**



తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా చల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 32 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 100% ఉత్తీర్ణత సాధించారు.కాగా వీరిలో 577 మార్కులతో డి కారుణ్య జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిందని ప్రధానోపాధ్యాయుడు కాటం మల్లారెడ్డి తెలిపారు. 550 కి పైబడి మార్కులు ఐదుగురు విద్యార్థులు సాధించగా, 500 మార్కుల పైన 15 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా 100% ఉత్తీర్ణత, జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు చల్వాయి పాఠశాల నుండి సాధించినందుకుగాను విద్యార్థులను అభినందిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసినటువంటి ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయుడు కాటం మల్లారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తేల్ల హరిత, మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ లు అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటిన

# పెంచికల్ పేట మండల విద్యార్థులు

**మండల ప్రథమ స్థానంగా పి. అంజలి,**

**ద్వితీయ స్థానంగా ఎన్. శ్రావ్య ఎంఈఓ రమేష్‌బాబు**

**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (01మే ):**

తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో పెంచికలపేట మండలంకు చెందిన విద్యార్థులు ఫలితాలు సత్తా చాటారు. మండలంలో మొత్తం 143 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 121 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారాని అందులో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల ప్రథమ స్థానంగా పి. అంజలి (506) ద్వితీయ స్థానంగా ఎన్. శ్రావ్య (501) పరీక్షలో సత్తా చాటారనీ ఎంఈఓ రమేష్ బాబు తెలిపారు.మండలంలోని కేజీబీవీలో 35 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 34 మంది ఉత్తీర్ణత సాధించరు, మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ఎస్ పాఠశాలలో 57 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా , ఏల్లూరు ఆశ్రమ పాఠశాలలో 25 మంది విద్యార్థులు కు 13 మంది మరియు జెడ్ పి హెచ్ ఎస్ చెడ్వాయి లో 26 మంది విద్యార్థులకు 23 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందనీ ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కవిత, విజయనిర్మల,గోపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు.



# పదవ తరగతి ఫలితాల్లో పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**ప్రజాదర్బార్,కరీంనగర్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ ఫలితాలు కేవలం పారమితకు సంబంధించిన ఒకే పాఠశాలది. ఇట్టి ఫలితాలలో 577 మార్కులతో రామోజుల సాయిశ్వర్, 573 మార్కులతో గంగిల సాన్విత్ రెడ్డి , 571 మార్కులతో ఉమ్మెంతుల మనస్విని, 570 మార్కులతో అగస్త్య మహావీర అత్యధిక మార్కులు సాధించారు. 550 ఆపైన మార్కులతో 39 మంది విద్యార్థులు, 500 మార్కులు ఆపైన 131 మంది విద్యార్థులు ఫలితాలు సాధించగా, 100% ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. బాలాజీ తెలిపారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుంది.

ఈ పద్దతిలో ఎక్కడా కూడా అధిక మార్కులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా? ఇ. ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు. ఎం. ప్రసాద్, టి.ఎస్వి. రమణ, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్ మరియు ఉపాధ్యాయలు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లి తండ్రులకు చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.





# అనిల్ హెల్త్ కేర్ హాస్పటల్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 30(ప్రజాదర్బార్):**

ములుగు జిల్లా కేంద్రములో అనిల్ ప్రైవేట్ హాస్పటల్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రైవేట్ వైద్యం, ప్రవేట్ హాస్పటల్ అందుబాటులో ఉండాలని అన్నారు. ములుగు జిల్లా వెనుకబడిన జిల్లా ఈ ప్రాంతం లో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు వెళ్లి చికిత్స చేసుకుంటున్నా రని, మన ములుగు జిల్లా లో నే మెరుగైన వైద్యం అందిస్తే పట్టణాలకు పోకుండా వైద్యం చేసుకోవచ్చని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కార్మిక దినోత్సవం విజయవంతం చేయాలి

**ఘట్టమ్మ జిపి మండల అధ్యక్షురాలు పెద్దమందడి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా దర్బార్)**

వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల కేంద్రంలో మే 1 న, 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను విజయవంతం చేయాలని, ఒక పండుగలా కాకుండా దీక్ష దినంగా జరుపుకోవాలని పెద్దమందడి జీపీ కార్మికుల అధ్యక్షురాలు ఘట్టమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మే డే వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల కార్పొరేట్ మతోన్మాద దోపిడీదారులు అణిచివేతలు, వివేక్షకులకు వ్యతిరేకంగా పోరాడుతూ, వర్గ ఐక్యత సాధించి వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని, కార్మిక వర్గ ప్రతిఘటన వల్ల నే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందన్నారు. 139 సంవత్సరాల క్రితం 10 గంటల నుండి 16 గంటలు వరకు పని దినముంటే, దాన్ని తగ్గించుకునేందుకు జరిగిన పోరాటంలో ప్రాణాలు సైతం



త్యాగం చేశారు ఆనాటి మన పోరాట యోధులు అని అన్నారు. మేడే 1 నా, జరిగే జెండా కార్యక్రమంలో, పెద్దమందడి మండల పరిధిలోని అన్ని గ్రామాల కార్మికులు, జెండావిష్కరణలో పాలుపంచు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, పెద్దమందడి మండల జిపి కార్మికుల విభాగం అధ్యక్షురాలు ఘట్టమ్మ, వెంకటమ్మ, సుందరయ్య, ఆంజనేయులు, కురుమన్న, బి.నిరంజన్, వాసన్న, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెం మండల కేంద్రంలోని

# రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్నగర్ ఏప్రిల్ 30 ప్రజా దర్బార్**



చింతలపాలెం మండల కేంద్రంలోని కొత్తగూడెం,ఎర్రకుంట తండా,చింతలపాలెం గ్రామ రైతులు హైదరాబాద్ సచివాలయంలో నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలవడం జరిగింది.రైతులు మంత్రితో మాట్లాడుతూ శివగంగా ఎత్తిపోతల పథకం లీకులతో రైతులు ఇబ్బంది పడుతున్నారని,ఎన్ ఎస్ పి అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరు పట్టించుకోవటం లేదని ,సిమెంట్ పైప్ లైన్ స్థానంలో ఐదు కిలోమీటర్ల వరకు ఐరన్ పైప్ లైన్ వేయాలని వివరించడం జరిగింది.అదేవిధంగా కొత్తగూడెం దారి మార్గాలు రైతులకు ఇబ్బందిగా ఉన్నాయని వెంటనే బీటీ రోడ్డు వేయించాలని రైతుల కోరగా సానుకూలంగా స్పందించి రైతుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని కాంట్రాక్టర్లకు,ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో చింతలపాలెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి,సిపిఐ నాయకులుఉస్తెలనారాయణరెడ్డి ,ఎర్రగుంట తండా మాజీ సర్పంచ్ వాంకుడోతూ హుస్సేను,మాలావత్ సామ్య,శివగంగా లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకట్ రెడ్డి,దొండపాటి వెంకటరెడ్డి,గంధం చంద్రయ్య,వీరం రెడ్డి నరేందర్ రెడ్డి,తాళ్లూరి సత్యం,ప్రసాద్,బాలు,చింత్ర్యాలరాజు,సిపిఐ నాయకులు రవి,బావోజి,గోపి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మార్కులతో వివేకానంద

# విద్యానికేతన్ విద్యార్థుల విజయకేతనం

**ప్రజాదర్బార్,కరీంనగర్ :**

స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు నిన్న ప్రకటించిన పది ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులతో అత్యుత్తమ ప్రతిభను కనబరచారు.గర్రెపల్లి దేవ(587)రాష్ట్ర స్థాయి మార్కులను సాధించడమే కాక,పరీక్షలకు హాజరైన 50 మంది విద్యార్థులలో 31 మంది 62శాతం విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించారు.ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం హర్షణీయమని,విద్యా సంస్థలు విద్యార్థుల విద్యా ప్రగతి ధ్యేయంగా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో విలువలతో కూడిన విద్యను అందిస్తుందన్నారు .కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జె మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏ వో తుంగాని సంపత్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## చర్లపల్లి రైల్వే టర్మినల్ ముందు

# మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ధర్నా

**రైల్వే ప్రయాణికుల సౌకర్యాలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపాటు.**

**రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిరసనగా దీక్ష.**

**చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు బస్సుల సౌకర్యము పెంచాలి.**

**చర్లపల్లి టర్మినల్ వైపు రోడ్డు విస్తరణ జరగాలి.**

**రోడ్డు మార్గంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి.**

**ఉప్పల్: ఏప్రిల్ 30( ప్రజా దర్బార్ ప్రతినిధి)**



చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు వెళ్లేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ధర్నా నిర్వహించారు. బుధవారం ఆయన టర్మినల్ ముందు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ దీక్ష చేపట్టి నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పదిహేను రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభమై ఇప్పటికీ మూడు నెలల సమయం గడుస్తున్నా కనీసం పరిపూర్ణమైన బస్సు సౌకర్యాలు కల్పించకపోడం దురదృష్టకరమన్నారు. ఈ టర్మినల్ ప్రారంభమైన నుంచి 25 ట్రైన్లతో పాటు, ప్రత్యేక రైళ్లన్నీ రాకపోకలు సాగిస్తున్నాయి. అలాంటి టర్మినల్ కు చేరుకోవాలంటే ప్రజలు నరకం చూస్తున్నారు. సరైన రవాణా సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టర్మినల్ కు చేరుకోవాలంటే సరైన రహదారి సౌకర్యం కూడా పూర్తి స్థాయిలో లేదు. నగరంలో వున్న అన్ని బస్సు డిపోల బస్సులు టర్మినల్‌కు నడపాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. నగరం నలుమూలల నుంచి టర్మినల్ కు బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్ని ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. తాను ఎమ్మెల్యేగా వున్న సమయంలో కేంద్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా విజ్ఞప్తులు చేసి, 450 కోట్లు మంజూరు చేయించానని ప్రభాకర్ చెప్పారు.

టర్మినల్ ప్రారంభ పనులు కూడా సాక్ష్యాత్తు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిపించామన్నారు. టర్మినల్ పూర్తయిన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతనే వర్చువల్‌గా ప్రారంభం చేయడం జరిగిందని గుర్తు చేశారు. టర్మినల్ ఏర్పాటు సమయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు కోరినా స్థలం కేటాయించలేదు. అయినా పట్టువదలకుండా వున్న స్థలంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన టర్మినల్ నిర్మాణం జరిగిందని ప్రభాకర్ చెప్పారు. అలాంటి టర్మినల్ ను సరైన రోడ్డు సౌకర్యాలు లేకుండా వున్నాయన్నారు. కనీసం వీధిదీపాలు కూడా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేపడుతోందని ప్రభాకర్ తూర్పారపట్టారు. ప్రభుత్వానికి తోడు జిహెచ్ఎంసి కూడా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే ప్రభుత్వం మెడలు ఎలా వంచాలో మాకు తెలుసు అని ప్రభాకర్ హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com